

సారలమ్మను తీసుకు వస్తున్న పూజారులు..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 29 జనవరి 2026 | 16 పేజీలు




# వనమంతా జనం..

## కన్నెపల్లి వెన్నెలమ్మ రాక

డోలు చప్పులతో, కొమ్ము వాయిద్యాలతో, ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ నృత్యాలతో నయా మేడారం సమ్మక్క సారలమ్మ నామస్మరణతో మారుమోగుతోంది. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు జంపనవాగులో జలకాలతో, వన దేవతల గద్దెల్లో పూనకాలతో మేడారం వనమంతా జనంతో కిక్కిరిసి పోయిం ది. కన్నెపల్లి నుంచి వచ్చిన సారలమ్మ రాకతో మేడారం జన సంద్రమైంది. పగిడిద్దరాజు, గోవిందరాజులను సారలమ్మతోనే వారి గద్దెలపై పూజారులు ప్రతిష్టించారు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త



- గద్దెపై కొలువుదీరిన సారలమ్మ..
- కన్నెపల్లి వెన్నెలమ్మ రాకతో మురిసిన మేడారం
- పగిడిద్దరాజు,గోవిందరాజులు సైతం
- సారలమ్మతో గద్దెపైకి కొలువుదీరిన వేళ..
- ఘనంగా మేడారం జాతర ప్రారంభం
- నేటి సాయంత్రం సమ్మక తల్లి గద్దెల పైకి ఆగమనం

2 లో



# జాతర వేళా చీకట్లో చిన్న గట్టమ్మ

చిన్న మేడారంలో మిరుమిట్లు గొలిపే లైట్లు
ఏలాంటి ఆర్భాటాలు లేకుండా చీకట్లో చిన్న గట్టమ్మ
భక్తులకు కనీస సౌకర్యాలు లేకపోవడం అవమానకరం
ఫోన్ వెలుతురులో మొక్కులు చెల్లిస్తున్న భక్తులు
ప్రతి ఏటా లక్షలకొద్ది భక్తుల మొక్కులందుకుంటున్న చిన్న గట్టమ్మ
ప్రభుత్వం,ఎమ్మెల్యే దృష్టి సారించకపోవడం ఆశ్చర్యకరం

2లో



వరంగల్ సిటి ప్రభాతవార్త : అగ్రం పహాడ్ మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సమయంలో చిన్న గట్టమ్మకు ప్రతి ఏటా అవమానం జరుగుతుంది. లక్షలాది మంది భక్తులు మినీ మేడారం జాతరకు చేరుకునే ముందు మొగిలిచర్ల లోని చిన్న గట్టమ్మకు మొక్కులు..

# గద్దెపై కొలువుదీరిన సారలమ్మ..

కన్నెపల్లి వెన్నెలమ్మ రాకతో మురిసిన మేడారం

పగిడిద్దరాజు,గోవిందరాజులు సైతం సారలమ్మతో గద్దెపైకి కొలువుదీరిన వేళ.. దారంతా వనం... వనమంతా జనం...

ఘనంగా మేడారం జాతర ప్రారంభం

నేటి సాయంత్రం సమ్మక తల్లి గద్దెల పైకి ఆగమనం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

డోలు చప్పులతో, కొమ్ము వాయిద్యాలతో, ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ నృత్యాలతో నయా మేడారం సమ్మక్క సారలమ్మ నామస్మరణతో మారుమోగుతోంది. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు జంపనవాగులో జలకాలతో, వన దేవతల గద్దెల్లో పూనకాలతో మేడారం వనమంతా జనంతో కిక్కిరిసి పోయింది. కన్నెపల్లి నుంచి వచ్చిన సారలమ్మ రాకతో మేడారం జన సంద్రమైంది. పగిడిద్దరాజు,గోవిందరాజులను సారలమ్మతోనే వారి గద్దెలపై పూజారులు ప్రతిష్టించారు.

## కన్నెపల్లి వెన్నెలమ్మ రాకతో మురిసిన మేడారం.

దక్షిణాది కుంభమేళ మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ప్రపంచం తలతిప్పి చూసేలా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న నాలుగు రోజుల పండుగలో తొలిరోజైనా బుధవారం కన్నెపల్లి నుంచి వచ్చిన సారలమ్మ మేడారంలోని గద్దెపై కొలువుదీరింది.పగిడిద్దరాజు, గోవిందరాజులు సారలమ్మతోనే గద్దెల మూలవాసుల సంస్కృతి సంప్రదాయాలకి ప్రతీకగా మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని 101 కోట్లతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన విషయం తెలిసిందే. కన్నెపల్లిలోని సారలమ్మ గుడి వద్ద ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం వడ్డెలు(పూజారులు) ప్రత్యేక పూజలు చేశారు.కన్నెపల్లిలోని గుడి నుంచి వెదురుబుట్టలో అమ్మవారి ప్రతిరూపమైన పసుపు,కుంకుమలు తీసుకుని మేడారానికి బయలుదేరారు. జంపన్నవాగు నుంచి గద్దెల వద్దకు చేరుకున్నారు. అప్పటికే అకడికి చేరుకున్న పగిడిద్దరాజు, గోవిందరాజులుతో కలిసి వడ్డెలు ముగ్గురి రూపాలను రాత్రి మేడారం గద్దెలపై చేర్చారు. కన్నెపల్లి నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలోని మేడారం గద్దెల వద్దకు సారలమ్మ వస్తున్న వేడుకను చూసేందుకు లక్షలాది మంది భక్తులు రహదారులకు ఇరువైపుల బారులు తీరారు.సారలమ్మను తీసుకువస్తున్న పూజారులు వీరిపై నుంచి దాటుకుంటూ వెళ్లారు. సారలమ్మ రాకను సూచిస్తూ ఆదివాసీ పూజారులు కొమ్ముబూరలు ఊదారు. ప్రత్యేక డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలతో కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయం మార్మోగింది. కన్నెపల్లి నుంచి బయలుదేరిన సారలమ్మ నేరుగా గద్దెలపైకి వెళ్లకుండా మేడారంలోని సమ్మక్క పూజా మందిరానికి చేరుకున్నది. అప్పటికే గోవిందరాజు, పగిడిద్దరాజు అక్కడికి చేరుకొన్నారు. పూజారులందరూ సంయుక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కట్టువేసిన అనంతరం అందరూ కలిసి సారలమ్మ గద్దెపైకి చేరుకొని తల్లిని గద్దెపై ప్రతిష్ఠించారు.కాక సారయ్య ఆధ్వర్యంలోని పూజారుల బృందం సారలమ్మను కన్నెపల్లి నుంచి గద్దెలపైకి తీసుకువచ్చారు.హనుమాన్ జెండా నీడలో కన్నెపల్లి వెన్నెలమ్మగా పేరున్న సారలమ్మ గద్దెలపైకి చేరింది.

## దారంతా వనం.... వనమంతా జనం..

సారలమ్మ, ఆమె భర్త గోవిందరాజులు, తండ్రి పగిడిద్దరాజు ప్రతిమలను గద్దెలపైకి తీసుకురావడంతో మేడారం, కన్నెపల్లి, రెడ్డిగూడెం, జంపన్నవాగు, నార్లాపూర్ పరిసర ప్రాంతాలు లక్షలాదిమంది భక్తులతో కిటకిటలాడాయి. ప్రభుత్వం తరఫున జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం అంతకుముందు కన్నెపల్లికి చేరుకుని అకడ వడ్డెలు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్



పర్యవేక్షణలో రోప్‌పార్టీ సిబ్బంది,సీఆర్‌పీఎఫ్ బృందం తాడు వలయంగా ఏర్పడి వీరికి భద్రత కల్పించారు.సారలమ్మ గద్దెపైకి రాగానే భక్తులు పరవశంతో ఊగిపోయారు. దర్శనం కోసం ఒకసారిగా గద్దెల వద్దకు వచ్చేందుకు ప్రయత్నించారు.భక్తి పారవశ్యంతో వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి.భక్తుల తాకిడి పెరగడంతో దర్శనానికి ఎక్కువ సమయం పడుతున్నది.

## జాతరకు పటిష్ట బందోబస్తు.

## ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో మేడారం జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఎస్పి సుధీర్ రామనాథ్ కేకన్ తెలిపారు.మహాజాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.మొత్తం 13 వేల మందికి పైగా పోలీసు సిబ్బందిని బందోబస్తు విధుల్లో నియమించామని, భక్తుల రద్దీని అంచనావేసి తగినచర్యలు తీసుకునేలా మేడారంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో అధునాతన సాంకేతికత ఏఐ టెక్నాలజీ, డిజిక్వెస్ట్ డ్రోన్ వంటివి ఏర్పాటు చేశామని ఎస్పీ పేర్కొన్నారు.

## నేడు గద్దె పైకి సమ్మక తల్లి ఆగమనం..

సమ్మక్క తల్లి మేడారం గద్దెలపైకి చేరడం జాతరలో అత్యంత ప్రధాన ఘట్టం.చిలుకలగుట్ట నుంచి మేడారానికి సమ్మక ప్రతిమను తీసుకొచ్చే ప్రక్రియ నేడు జరుగుతుంది. సాయంత్రం గిరిజన సంప్రదాయం ప్రకారం ప్రధాన పూజారి చిలుకలగుట్టపై నుంచి కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మకను వెదురు కంకబొంగులో భద్రపర్చుకుని తీసుకొస్తారు. ప్రభుత్వ లాంఛనాల ప్రకారం తుపాకులతో కాల్పులు జరిపిన తర్వాత సమ్మక ప్రతిమతో వడ్డెలు బయల్దేరుతారు. ఆ సమయంలో భక్తులు.. సమ్మకకు ఎదురేగి కోళ్లను, మేకలను బలి ఇస్తారు. రాత్రి సమ్మకను గద్దెపై ప్రతిష్ఠించాక భక్తులు మొకులు చెల్లించుకుంటారు. వనదేవతలందరూ కొలువై ఉండడంతో గురువారం రాత్రి నుంచి శుక్రవారం రాత్రి వరకు పెద్దసంఖ్యలో భక్తులు చెల్లించుకుంటారు చెల్లించుకుంటారు. ఈ క్రమంలో సుమారు మేడారం పరిసర ప్రాంతాలలో కోటి 50 లక్షల మందికి పైగా భక్తులు ఉంటారని అధికార యంత్రాంగం అంచనా వేస్తున్నారు.









# జాతర వేళా చీకట్లో చిన్న గట్టమ్మ

చిన్న మేడారంలో మిరుమిట్లు గొలిపే లైట్లు

ఏలాంటి ఆర్భాటాలు లేకుండా చీకట్లో చిన్న గట్టమ్మ

భక్తులకు కనీస సౌకర్యాలు లేకపోవడం అవమానకరం

ఫోన్ వెలుతురులో మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

ప్రతి ఏటా లక్షలకొద్ది భక్తుల మొక్కులందుకుంటున్న చిన్న గట్టమ్మ

ప్రభుత్వం,ఎమ్మెల్యే దృష్టి సారించకపోవడం ఆశ్చర్యకరం

వరంగల్ సిటి ప్రభాతవార్త :

అగ్రం పహాడ్ మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సమయంలో చిన్న గట్టమ్మకు ప్రతి ఏటా అవమానం జరుగుతుంది. లక్షలాది మంది భక్తులు మినీ మేడారం జాతరకు చేరుకునే ముందు మొగిలిచర్ల లోని చిన్న గట్టమ్మకు మొక్కులు చెల్లించడం ఆనవాయితీ. రాత్రి,పగలు అంటూ తేడా లేకుండా చిన్న గట్టమ్మను చేరుకుంటున్న భక్తులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి వేళలో సెల్ ఫోన్, వాహనాల లైట్ వెలుతురులో భక్తులు మొక్కులు చెల్లిస్తున్నారు.జాతర సమయం లో మొగిలిచర్ల శివారులో ఉన్న చిన్న గట్టమ్మ లక్షలాది మంది భక్తుల మొక్కులందుకుంటున్న అభివృద్ధికి నోచుకోకపోవడం ఆశ్చర్యకరం. ప్రభుత్వ దేవాదాయ శాఖ, స్థానిక ఎమ్మెల్యే చిన్న గట్టమ్మ పై దృష్టి సారించకపోవడంతో చుట్టుపక్కల గ్రామల ప్రజలు మండిపడుతున్నారు.

## చిన్న గట్టమ్మ భక్తులకు అవమానకరం

మినీ మేడారం జాతరకు చేరుకునే ముందు మొగిలిచర్ల శివారు లోని చిన్న గట్టమ్మ మొక్కుల కోసం వెళ్లిన భక్తులకు అనుమానం జరుగుతుందని ఆవేదన చెందుతున్నారు.ప్రతి ఏటా లక్షలకొద్ది భక్తులు అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ జాతర కు చేర్చుకుంటారు. జాతర కు పోయే మార్గమధ్యలో మొగిలిచర్ల శివారు లో ఉన్న చిన్న గట్టమ్మ కు రాత్రి పగలు అంటూ తేడా లేకుండా మొక్కులకు పోతున్న భక్తులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి వేళలో కరెంట్ లేక భక్తులు సెల్ ఫోన్, వాహనాల లైట్ వెలుతురు లో కొబ్బరికాయలు కొడుతున్నారు.ఇగా పగలు అయితే కాళ్ళు,చేతులు కడుక్కుని తల పైన కాసిన్ని నీళ్ళు చల్లుకోళడానికి నీరు లేకపోవడంతో గట్టమ్మ తల్లి గుడి లోకి పోవడానికి వీలు లేకపోవడం తో భక్తులు నిరాశ చెందుతున్నారు. కొన్ని వందల శతాబ్ద కాలం క్రితం వెలిసిన మినీ మేడారం జాతర కాలంలోనే చిన్న గట్టమ్మ వెలిసిందని గట్టమ్మ సేవకులు, భక్తులు చెప్పుతున్న చరిత్ర.అంతటి చరిత్ర కలిగిన చిన్న గట్టమ్మ ప్రతి ఏటా జాతర సమయంలో లక్షలాది మంది భక్తుల పూజలు అందుకుంటుంది.అయిన ఆ నాటి నుండి నేటి వరకు చిన్న గట్టమ్మ అభివృద్ధి కి నోచుకోలేకపోవడం తో ప్రభుత్వ అధికారుల పై,స్థానిక ఎమ్మెల్యే పై చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు.

## ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించండి

వందల శతాబ్దం కాలం నాటి చరిత్ర,ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు చేరుకుంటున్న చిన్న గట్టమ్మ అభివృద్ధికి నోచుకోలేకపోవడం దుర దృష్టికరం అని భక్తులు అసహనం చెందుతున్నారు. ఇన్ని సంవత్సరాలు గా ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే లు చిన్న గట్టమ్మ పై దృష్టి సారించకపోవడం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.చిన్న గట్టమ్మ పై ఇంత చిన్న చూపు చూడడం ఏంటని లక్షలాది మంది భక్తులు మండిపడు తున్నారు. గతంలో చెక్క బొమ్మతో ఉన్న గట్టమ్మను సేవకులు సొంత ఖర్చులతో చిన్న రూం వేసిన ఆనవాళ్లు తప్ప మారేమి లేదు.ఈ సారైనా జాతర సమయంలో గట్టమ్మ వద్ద కనీసం నీరు,విద్యుత్ వసతులు కల్పించాలని కోరుతున్నారు. వాహనల ట్రాఫిక్ నియంత్రణ కోసం పార్కింగ్ స్థలం ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ అధికారులు,స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికైనా చిన్న గట్టమ్మ వద్ద భక్తుల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.





# ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ అసోసియేషన్ స్కూల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ కల్చరల్, జనవరి 28 ప్రభాతవార్త :**

ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్స్ అసోసియేషన్ (పీఎస్‌హెచ్‌ఎంఎ) ఆధ్వర్యంలో రూపొందించిన స్కూల్ క్యాలెండర్‌ను జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు సంయుక్తంగా మాట్లాడుతూ



ప్రాథమిక పాఠశాలల సర్వతోముఖాభివృద్ధిలో ప్రైమరీ హెడ్మాస్టర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో జిల్లా జాతీయస్థాయిలో ముందంజలో నిలిచినట్లే, రాబోయే ఎఫ్ఎల్ఎస్ సర్వేలో కూడా జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పీఎస్‌హెచ్‌ఎంఎ రాష్ట్ర కార్యదర్శి బుర్ర రమేష్ మాట్లాడుతూ కలెక్టర్ల సూచనలు, సలహాలను అనుసరిస్తూ, తమ మార్గనిర్దేశంలో ఫిబ్రవరి 26న నిర్వహించనున్న ఎఫ్ఎల్ఎస్ సర్వేలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సంఘ సభ్యులంతా సమిష్టిగా కృషి చేస్తారని తెలిపారు. ప్రాథమిక పాఠశాలల విద్యా నాణ్యత, ప్రగతికి పీఎస్‌హెచ్‌ఎంఎ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారు రేణిగుంట్ల మురళి, రాష్ట్ర కౌన్సిలర్ సమ్మక్క, జిల్లా గౌరవ అధ్యక్షులు మర్యాల రమేష్, జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గైని శంకరయ్య, కోశాధికారి బుక్క శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు యన్. లలిత, జిల్లా కార్యదర్శులు పసునూరి మంజుల, శ్రీనివాస్‌రెడ్డి, సుజాత, పద్మారాణి, పద్మావతి, మాధవిలత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ మండలస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

**తరిగొప్పుల, జనవరి 28 ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను వెలికితీసేందుకు గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సీఎం కప్-2026పోటీలను నిర్వహిస్తుండగా, అందులో భాగంగా ఇప్పటికే ఈ పోటీలు ప్రారంభం కాగా, గ్రామీణ స్థాయిలో ముగియడంతో మండలస్థాయి ఖోఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ అర్జుల జ్యోతిరెడ్డి, ఎంఆర్



ఓ మహిపాల్‌రెడ్డి, ఎంపిడిఓ బి. లావణ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సియం కప్ క్రీడా పోటీలు ఔత్సాహిక క్రీడాకారులకు మంచి అవకాశం అని, గ్రామీణ క్రీడాకారుల్లో దాగున్న ప్రతిభ బయటికి వస్తుందని, గ్రామస్థాయి నుండి ప్రపంచస్థాయి వరకు క్రీడాకారులను తీర్చి దిద్దడమే ప్రభుత్వం నిర్వహిస్తున్న సి ఎం కప్ ప్రధాన ఉద్దేశ్యం అని ఈ అవకాశన్ని క్రీడాకారులు వినియోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ జానకి, హెచ్‌ఎం పాలెపు విజయ, పంచాయతీ కార్యదర్శి బి. భాగ్యలక్ష్మీ, ఏఎస్ఐ రాజయ్య, పిఈటీ లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబానికి బియ్యం అందచేత

**నర్మెట, జనవరి 28 ప్రభాతవార్త :**

నర్మెట మండలంలోని వెల్దండ గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన చేర్యాల పెద్ద చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈసందర్భంగా చంద్రయ్య కుటుంబాన్ని గ్రామ సర్పంచి కంతి



ఆంజనేయులు పరామర్శించి 25కేజీల బియ్యం అందచేశారు. అదేవిధంగా కంతి ఆగమ్మ కుటుంబ సభ్యులకు 25కిలోల బియ్యం చొప్పున మొత్తం 50కిలోల బియ్యన్నీ వారి కుటుంబ సభ్యులకు అందించి పరామర్శించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుస్సీలతా కర్ణాకర్ రెడ్డి వార్డు సభ్యులు కళ్యాణం ఉప్పలవ్వ, సిద్ధిరాములు, కళ్యాణం విజయ, సిద్ధుల, పిట్టల అంజ నేయులు, బిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షుడు చేర్యాల సత్యనారాయణ, గ్రామ అధ్యక్షుడు కొన్నే సంపత్, యూత్ అధ్యక్షుడు నీల వెంకటేష్, నాయకులు గూటం మనోహర్, కొంపల్లి భాస్కర్, ఇమ్మడి రవీందర్, గూటం పరమేశ్, పాకనాటి శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, షాడ ప్రభాకర్, కుంచం మల్లేష్, తమ్ముడి సోమయ్య, కళ్యాణం రాజు, కర్ణాకర్, కంతి చరణ్‌కుమార్, ఎర్ర కర్ణాకర్, కంతిరవి, లాజర్ పలువురు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన మన్‌సాన్‌పల్లిలో చిన్నమేడారం జాతర

**బచ్చన్నపేట, జనవరి 28 ప్రభాతవార్త :**

కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారంగా నిలిచే తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవతలైన సమ్మక్క సారక్క వనదేవతల జనజాతర ఎల్లమ్మ బోనాలతో బుధవారం బచ్చన్నపేట మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామంలో చిన్నమేడారంలో వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామ మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో డప్పు చప్పుల మధ్య శివసత్తుల పూనకాలతో ప్రదర్శనగావెళ్లి ఎల్లమ్మ దేవతకు బోనాలు సమర్పించారు. దేవతకు పసుపు, కుంకుమ గాజులు, ఓడి బియ్యాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వన దేవతలకు సమర్పించుకునేందుకు భక్తులు ఓడి బియ్యాలు, బంగారం, గొర్రెలు, మేకలు, ఇతర వంట సామగ్రి తీసుకుని వాహనాలల్లో జారతకు పెద్దఎత్తున చేరుకుంటుడడంతో మెల్లమెల్లగా ప్రాంతమంతా జనార్యణంగా మారుతుంది. ఆలయం పరిసరాలల్లో పెద్దఎత్తున్న దుకాణాలు, హోటళ్లు వెలిశాయి. గద్దెలకు సుమారు 2కిలో మీటర్ల దూరంవరకు చెట్టూ, పుట్ట, చేను, సెలకల్లో భక్తులు తమ విడిది స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. అడవి తల్లుల ఆగమనం అనంతరం మొక్కలు సమర్పించుకోవాలని దృఢ సంకల్పంతో వన దేవతల రాకకోసం ఎదురు చూస్తున్నారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భారీబందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల ఆరాధ్యదైవమైన సారలమ్మ నేడు మన్‌సాన్‌పల్లి శివారులోని ఏదులగుట్ట వద్ద ప్రత్యేక పూజలు స్వీకరించి అనంతరం గద్దెనెక్కనుంది. ఆ సమయంలో వన దేవతల ఆలయ ప్రాంతం జనసంద్రం కానుంది. ప్రతీరెండు సంవత్సరాలకు ఒకసారి ఇక్కడి వనదేవతల జాతర పెద్ద మేడారం జాతర తరహాలో జరుగనుంది.



# డప్పుకళాకారులకు డప్పులు అందచేసిన సర్పంచ్

**చిల్పూర్, జనవరి 28 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామసర్పంచ్ నీల కర్ణాకర్ బుధవారం శ్రీపతిపల్లి గ్రామానికిచెందిన డప్పుకళాకారులకు డప్పులు అందించాలని కోరగా తక్షణమే స్పందించిన సర్పంచ్ సమ్మక్క సారక్కజాతరలో అమ్మవార్ల ముందు రూ.18వేల విలువైన డప్పులను డప్పుకళాకారులకు అందించారు. ఈసందర్భంగా డప్పుకళాకారులకు సర్పంచ్ కర్ణాకర్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో శ్రీపతిపల్లి ఉపసర్పంచ్ శ్రీలత -రాజు, తాజామాజీ వార్డు మెంబర్ మోతె రజనీకాంత్, మోతె చంద్రయ్య, రాకేష్, లింగం, రాజు తదితరులు పాల్గొన్నారు.






# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**రఘునాథపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని కోమల్లలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పెద్దపల్లి రాకేష్ (20) వెల్డింగ్ పనులు చేస్తు జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో వెల్డింగ్ పనుల నిమిత్తం మండలకేంద్రమైన రఘునాథపల్లిలో తన స్నేహితుడిని కలిసేందుకు రాత్రి సమయంలో బస్సుఎక్కి స్టేషన్ సమీపంలో బస్సుదిగి ఎదురుగా ఉన్న చెంచురమేష్ ఇంటివైపు ఉన్న సర్వీస్ రోడ్డుకు వెల్లుతున్నాడని, కాగా, ఇదే సమయంలో హైదరాబాదు నుండి హన్మకొండ వైపు వెళ్లుతున్న గుర్తు తెలియని కారు ఢీకొంది. దీంతో రాకేష్ తలకు బలంగా తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు గుర్తించి 108 వాహనంలో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు హైదారాబాదులో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అక్కడ నుండి గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు మృతి చెందారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ యాదవ్ తెలిపారు. మృతిడికి తల్లి, తండ్రి, అన్నయ్య ఉన్నారు.

# రాబోయేకాలం మనదే.. కార్యకర్తలకు అండగా ఉంటా

**రఘునాథపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :**

రాబోవు కాలం మనదేనని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ స్పష్టం చేశారు. బుధవారం బీజేపీ పార్టీకి రాజీనామ చేసి హైదారాబాదులోని



తెలంగాణ భవన్‌కు తరలివెల్లేందుకు టిఆర్ఎస్ కార్యకర్తలతో భారీర్యాలీతో హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈసందర్భంగా టోల్గేట్ దగ్గర టిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అరూరి మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల తల్లిలాంటి బీఆర్ఎస్ పార్టీని వీడడం జరిగిందని, రాష్ట్రఅభివృద్ధి కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణరెడ్డి, నాయకులు ఎండీ. రంజాన్, రేసుక కుమార్, గైని శ్రీనివాస్, శాగ నాగరాజు, చిట్యాల యాకయ్య, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని శవం లభ్యం

**రఘునాథపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :**

అనుమానస్పదంగా సుమారు రెండునెలల క్రితం మృతి చెందిన ఓ వ్యక్తి శావాన్ని గుర్తించిన్నట్లు ఎస్ఐ డి.నరేష్ యాదవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోవర్ధనగి గ్రామంలోని హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై గల పెంట్రోల్‌బంక్ సమీపంలోని కందకంలో గుర్తు తెలియని 55 నుండి 80 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిఉన్న వ్యక్తి గుంతలోపడి మృతి చెంది ఉన్నాడని, ఎవ్వరు చూడకపోవడంతో మృతదేహం ఆస్తి పంజరాన్ని తలపించే విధంగా ఉందని తెలిపారు. కాగా, మృతుడి ఒంటిమీద షర్టులేదని కేవలం ఒక్క నెక్కర్ (షాట్) ఉందని, గ్రామ పంచాయితి కార్యదర్శి త్రివేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.






## మహాదేవపూర్ లో వీధి లైట్లు ఏర్పాటు

మహాదేవపూర్, జనవరి 28 ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై బొమ్మపూర్ క్రాస్ వద్ద వీధిలైట్లను మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబానో ఏర్పాటు చేశారు. గత మూడు సంవత్సరాలు పాడైపోయిన వీధిలైట్లను సర్పంచ్ నూతనంగా ఎన్నికైన కొద్ది రోజుల్లోనే లైట్లు ఏర్పాటు చెయ్యడం హర్షించ విషయమని మండల ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎలక్ట్రిషన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి మంత్రి శ్రీధర్ బాబు

### వైద్య చికిత్స కోసం రూ. 2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు

మహాదేవపూర్, జనవరి 28, ప్రభాతవార్త



ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో తాను ఎప్పుడూ ముందుంటానని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరోసారి నిరూపించుకున్నారు. మంథని నియోజకవర్గం మహాదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి స్వామి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న స్వామి విషయం మంత్రి దృష్టికి వెళ్ళింది. బాధితుడి పరిస్థితిపై తక్షణమే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,50,000/ (రెండు లక్షల యాభై వేల రూపాయల) విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓసీ) మంజూరు చేయించారు. ఈ మేరకు మంజూరైన ఎల్ఓసీ పత్రాన్ని మంత్రి ఆదేశాల మేరకు వారి ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. అత్యవసర సమయంలో భారీ ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకి కుమ్మరి స్వామి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "దుద్దిళ్ళ హస్తం పేదల నేస్తం" అనే నినాదంతో మంత్రి నియోజకవర్గ ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ అందరి మన్ననలు పొందుతున్నారు.

## మహాదేవపూర్ నుండి మేడారంకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ప్రారంభం

మహాదేవపూర్, జనవరి 28, ప్రభాతవార్త



మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబానో అభ్యర్థన మేరకు మహాదేవపూర్ నుండి మేడారంకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. భూపాలపల్లి ఆర్టీసీ మేనేజర్ ఇందుతో కలిసి సర్పంచ్ హసీనా బానో బుధవారం ఈ సౌకర్యాన్ని ప్రారంభించారు. మహాదేవపూర్ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని, మేడారం వెళ్లే భక్తులకు మహాలక్ష్మి ్మ పథకం వర్తిస్తుందని సర్పంచ్ తెలిపారు. మహాదేవపూర్ నుండి వెళ్లే భక్తులు అధిక సంఖ్యలో ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని, మేడారం వన దేవతలు సమ్మక్క సారలమ్మ దీవెలను పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుంగల శ్రీజ, వార్డు సభ్యులు పడాల రాజమోళి, రాములు, మహమ్మద్, గడ్డం వెంకటేశ్వరస్వామి, నల్లభూగ సమ్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అక్రం, ఆర్టీసీ సిబ్బంది బీఎస్ రెడ్డి, నయిమ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఆర్ యుపీపీ క్యాలెండర్ ఆవిష్కరణ

### ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వానికి విజ్ఞప్తి

కాటారం, జనవరి 28, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని జెడ్పిహెచ్ఎస్ సుందర్ రాజ్ పేట ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ (ఆర్ యుపీపీ టీ/1927) జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఆర్ యుపీపీ జిల్లా అధ్యక్షులు బైరి నరసింహ స్వామి, గౌరవ అధ్యక్షులు ఏ. ప్రతాప్, కార్యవర్గ సభ్యులు సీతమహాలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు బైరి నరసింహ స్వామి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 1/2005 చట్టాన్ని రద్దు చేయాలలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) అమలు చేయాలన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం ను పూర్తి స్థాయిలో అమలు చేసి, నగదు రహిత వైద్య సేవలను అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం (డీఏ) బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా తక్షణమే కొత్త పే రివిజన్ కమిషన్ (పిఆర్సీ) నివేదికను అమలు చేయాలన్నారు. 317 జీ.ఓ. ద్వారా తలెత్తిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిదంగాప్రతి ప్రాథమిక పాఠశాలలో తెలుగు/హిందీ భాషోపాధ్యాయులను నియమించాలని, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని జిల్లాలకు ప్రభుత్వం 3 రోజుల సెలవులు ప్రకటించాలన్నారు. పై సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## చిత్తశుద్ధితో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

### జయశంకర్ జిల్లా మారితే రాబోయే ఎన్నికల్లో పోటీ చేయను

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారుతుందన్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని ప్రతిపక్షాలకు ఎమ్మెల్యే హెచ్చరిక

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఉభయ కమ్యూనిస్టు నేతలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పట్టణ అధ్యక్షుడు తదితర ముఖ్య నేతలతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ జనవరి నెలలో మున్సిపాలిటీలో 63 కోట్ల అభివృద్ధి పనులు రాష్ట్ర మంత్రులచే శంకుస్థాపన చేయించాలని ప్రకటించారు. భూపాలపల్లి మున్సిపాలిటీని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం అన్నారు. మున్సిపాలిటీని చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తామని, తెలంగాణ రాష్ట్రంలో భూపాలపల్లి మున్సిపాలిటీ నెంబర్ వన్‌గా చేస్తామని ఎమ్మెల్యే సత్యనారాయణరావు పేర్కొన్నారు. భూపాలపల్లికి నర్సింగ్ కాలేజీ, అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లను తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రోడ్డు, అభివృద్ధి, మున్సిపాలిటీలో పేదలకు ఇంద్రమ్మ ఇళ్లు 600 మందికి ఇచ్చామని, రాబోయే రోజుల్లో ప్రతి ఇల్లు లేని పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలిపారు. మున్సిపాలిటీలో రోడ్డు ప్రమాదాల నుండి బయటపడడానికి సుమారు 500 కోట్లతో బైపాస్ రోడ్డు తీసుకువచ్చామని, సింగరేణి కాలనీలకు జంగేడు, వేషాలపల్లెలకు స్మశాన వాటికలకు కోటి రూపాయల నిధులు తెచ్చామని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, వైద్య సేవలు మెరుగుపరుస్తామన్నారు. జంగేడు నుండి వేషాలపల్లి రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్ కల్పిస్తున్నామని, 20వ వార్డులో గత ప్రభుత్వాలు కొన్ని వీధులకు కరెంటు ఇవ్వకపోతే మున్సిపల్ నిధులతో విద్యుత్ సౌకర్యం కల్పించామని చెప్పారు. మున్సిపాలిటీలో చిత్తశుద్ధితో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, జిల్లా కేంద్రంలో ఆరు కోట్లతో వెజిటేబుల్ మార్కెట్, ఏడు కోట్లతో అంబేద్కర్ కళాభవనం శంకుస్థాపన చేశామని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉన్న వంద పడకల హాస్పిటల్, సింగరేణి హాస్పిటల్‌కు సిటీ స్కాన్, ఎమ్మారై మిషన్లు తెచ్చి నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, మున్సిపాలిటీ పరిధిలో హౌసింగ్ సైట్లకు, గుడిసెల వాసులకు పట్టాలు ఇవ్వాలని రెవెన్యూ మంత్రిని కోరతామని చెప్పారు. అభివృద్ధి పునాదులు రాజీ చేయకపోతే పోటీ చేయనని నియోజకవర్గంలో, మున్సిపాలిటీలో అభివృద్ధికి వేసిన పునాదిరాళ్లకు అభివృద్ధి చేసి చూపించకుంటే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని హెచ్చరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 30 వార్డుల్లో కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి, మూడు సంవత్సరాల్లో మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేసుకోవాలని పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య, శిరుప అనిల్, చల్లూరి మధు, దాట్ల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, క్యాత రాజు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ తల్లుల దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మొగుళ్లపల్లి, జనవరి 28, ప్రభాత వార్త:



మొగుళ్లపల్లి మండలంలోని ముల్కలపల్లి మొగుళ్లపల్లి గ్రామాల మధ్యనున్న మూడు వాగుల ఒడ్డున జరిగే మినీ సమ్మక్క సారలమ్మ జాతరను బుధవారం భూపాలపల్లి శాసనాసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ప్రారంబించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా రాజరాజేశ్వరి స్వామికి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కానుకలను అందజేశారు. జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన దేవతలను దర్శించుకోని ఆమ్మల ఆశీర్వదంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని జాతర కమిటీ సభ్యులకు, అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు భక్తుల కోసం ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునిత ఎంపిడివో సురేందర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంగధారావు, ప్రధాన కార్యదర్శి చదువు అన్నారెడ్డి, మొగుళ్లపల్లి సర్పంచ్ చాట్ల విజయ వివిధ గ్రామాల సర్పంచ్లు, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వనదేవతలకు పట్టు వస్త్రాల సమర్పణ

**-మొక్కలు సమర్పించిన అధికారులుజాతర చైర్మన్**

**-గద్దెకు చేరుకున్న సారన్కేడు సమ్మక్క తల్లి రాక**

**నల్లబెల్లి, జనవరి 28, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం సమ్మక్క సారలమ్మ జాతర ఘట్టం బుధవారం అంగరంగ వైభవంగా అట్టహాసంగా ప్రారంభమైంది. మండలంలోని మద్ది మేడారం టేకుల మేడారం జాతర లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. బుధవారం రాత్రి సమ్మక్క కూతురు సారక్క గద్దెకు చేరుకోవడంతో ఒకసారిగా భక్తులు పోటెత్తారు. జాతర పూజారులు దురిశెట్టి నాగరాజు హరికృష్ణ లు వారి స్వగ్రామమైన గుండ్లపహాడ్ శివారు గాంధీనగర్ వారి స్వగృహం నుండి సారాలమ్మను డప్పు చప్పులు మంగళ వాయిద్యాల మధ్య కోలాహలంగా మద్ది మేడారం జాతర గడ్డకు తీసుకొని వచ్చారు. ముందుగా మద్ది మేడారం జాతరలోని



మనదేవతలకు జాతర చైర్మన్ పబ్బు రాజేష్ మీనా దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించడంతో స్థానిక తహసిల్దార్ ఉప్పు కృష్ణ ఇంచార్జ్ ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు ల చేతుల మీదుగా వనదేవతలకు వస్త్రా అలంకరణ చేయించారు. ఊరేగింపుగా ధూప దీప నైవేద్యాలను మన దేవతలకు సమర్పించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక ఎస్సై వి గోవర్ధన్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తంగా సారలమ్మ గడ్డకు చేరుకోవడంతో అటు టేకుల మేడారం ఇటు మద్ది మేడారం భక్తుల రాకతో బుధవారం జాతర అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నాగరాజు పల్లె సర్పంచ్ ఎరుకల లలిత రఘున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి. మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి. టేకుల మేడారం



జాతర చైర్మన్ కొట్టెం రాజ్ కుమార్. గోవిందాపూర్ సర్పంచ్ పాడ్య రజిత. మూడు చెక్కలపల్లి సర్పంచ్ సపావట్ కవిత దేవ్ సింగ్. రెండవ ఎస్ ఐ లక్ష్మారెడ్డి జాతర కమిటీ డైరెక్టర్లు వివిధ శాఖల అధికారులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పరిసర గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు. నేడు సమ్మక్క తల్లి రా బుధవారం సారక్క మద్ది మేడారం టేకుల మేడారం జాతర లోని గద్దెకు చేరుకోవడంతో పట్టాసంగా మద్ది మేడారం టేకుల మేడారం జాతర ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో నేడు సాయంత్రం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో సమ్మక్క జాతర గద్దెలకు చేరుకుంటుందని జాతర పూజారులు తెలిపారు. సమ్మక్క సారక్కలు గద్దలకు చేరుకున్న అనంతరం భక్తులు తమ మొక్కుబడులు సమర్పించుకుంటారని వారు తెలిపారు.




## జంతువులను సంరక్షించాలి

**ఖానాపురం, జనవరి 28, ప్రభాతవార్త**

జంతువులను సంరక్షించాలని తెలంగాణ రాష్ట్ర జంతు సంక్షేమ సంస్థ జేడీ డా.ఎం.బాలకృష్ణ అన్నారు. బుధవారం జంతు హింస నివారణ సంఘం వరంగల్ జిల్లా తరుపున ఖానాపురంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి పశువుల హాస్పిటల్ వరకు విద్యార్థిని, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కుక్కలకు ఉచిత రేబీస్ టీకాలను డా.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వీధుల్లో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు, గేదెలు తదితర జంతువులపట్ల కరుణతో వ్యవహారించాలని వివరించారు. ఖానాపూర్ గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ పాల్గొని పక్షులు నివసించే ఆవాసాలైన వృక్షాలను నరకరాదని వాటికి అందుబాటులో నీటి తొట్టీలు ఏర్పాటు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఎన్‌రెడ్డి, డా.ఎం. విద్య, డా.బి.సురేష్, డా.రాధిక, ఉప్పరపల్లి, ఖానాపురం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన నాడెం శాంతికుమార్

**నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త**



రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతికుమార్ బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇంతకాలం వైఎస్ఆర్ సీపీ పార్టీలో కొనసాగిన నాడెం శాంతికుమార్ మున్సిపల్ ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీలో చేరడం చర్చనీయంగా మారింది. ఆయనతో పాటు మాజీ జడ్పీటిసి పెండెం రాజేశ్వరి, పెండెం శివానంద్, జినుకల రాజు, వైఎస్ఆర్‌సిపి నాయకులు లాలునాయక్, గాండ్ల రాజులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి కోసం నిధులు ఉన్నప్పటికి రెండు సంవత్సరాలుగా నర్సంపేట మున్సిపాలిటీ నిర్లక్ష్యానికి గురైందన్నారు. తాను పట్టణాభివృద్ధి కోసం నిధులు మంజూరి చేయిస్తే చిత్తుకాగితాలంటూ అధికార పార్టీ నాయకులు ప్రచారాలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామస్వామినాయక్, మునిగాల వెంకటరెడ్డి, రాయిడి రవీందర్‌రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నల్లా మనోహన్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, గోనె యువరాజు, కాట్ల భద్రయ్య, పొన్నం మొగిళి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రమదానంతో నల్లమాటు గండి పుడిచివేత

**-అభినందించిన మండల ప్రజలు**

**-అధికారుల సహకారంతో రైతుల శ్రమదానం**



**నల్లబెల్లి, జనవరి 28, ప్రభాతవార్త**

మండలంలోని రంగాయ చెరువు సాగునీటి కాలువకు సంబంధించిన నల్లమాటు ప్రాంతంలో ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో తాగు నీరంతా వృధా పోవడాన్ని గమనించిన అన్నదాతలు మంగళవారం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో బుధవారం నల్లమాటు ఆయకట్టు రైతులు తమ సొంత ఖర్చులతో గండి పడిన చోట శ్రమదానంతో పూడ్చి వేసుకున్నారు నల్లమాటు మరిన్ని సంవత్సరాలు పక్కాగా నిలిచి ఉండే విధంగా మత్తడిని నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు మాట్లాడుతూ ఈ సమస్యపై అధికారులు దృష్టికి తీసుకు వెళ్లడంతో అధికారుల సహాయ సహకారాలతో గండి పడిన ప్రాంతాన్ని శ్రమదానంతో పూడ్చామని వారు పేర్కొన్నారు. యాసంగి పంట సాగయ్య సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు నల్లమటుకు గండి పెట్టడం పట్ల అన్నదాతలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని. ఈ సమస్యను వారికి వారిగా రైతన్నలు పరిష్కరించుకునేందుకు శ్రమదానంతో నల్లమాటు గండి పూడ్చడం అభినందనీయమని మండల ప్రజలు పేర్కొన్నారు. తమ శ్రమదానానికి సహకరించిన అన్ని పార్టీల నాయకులకు సంబంధిత శాఖ అధికారులకు రైతన్నలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

**దుగ్గొండి, జనవరి 28, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో కాప్పులు అయ్యేలా చేయాలని డిప్యూటి డీఎఅండ్ హెచ్‌వో డా. ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది ఓపీ ఫార్మసిస్టు గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయ పాలన తప్పకుండా పాటించాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. షుగర్, బీపీ, క్యాన్సర్ వ్యాది గ్రస్తులకు అవగాహన కల్పించాలన్నారు. చిన్నపిల్లలకు టీకాలు పడేవిధంగా వేయించాలన్నారు. సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. డా.కిరణ్‌రాజ్, డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, తదితరులున్నారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

**నల్లబెల్లి, జనవరి 28, ప్రభాతవార్త**



క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి పేర్కొన్నారు. మండలంలోని గోవిందా పూర్ స్నేహ యువజన సంఘాల ఆధ్వర్యంలో టేకుల మేడారం జాతర నిర్వహణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సారంగపాణి మాట్లాడుతూ. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని గెలుపును ఏ విధంగా ఆస్వాదిస్తామో ఓటమిని సైతం ఆ విధంగానే ఆహ్వానించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో దాగివున్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. అనంతరం విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ చతుర్ధగా విభజించి మొదటి బహుమతి రూ. 10,116/ తిధియ బహుమతి రూ 7,116/ తృతీయ బహుమతి రూ. 5,116/ నాలుగవ బహుమతి రూ. 3116/ తోపాటు మెమొంటోలను అందజేశారు. పాడ్య రజిత మోతిలాల్, ఉప సర్పంచ్ శ్రీలత సమ్మయ్య. గుండ్లపహాడ్ మాజీ సర్పంచ్ కడదురి కటయ్య. నారక్క పేట మాజీ ఎంపీటీసీ గుండాల రాజా కొమురయ్య. ముహూర్తాల రామారావు. దుంపల ఇంద్రారెడ్డి. టేకుల మేడారం చైర్మన్ కొట్టం రాజ్ కుమార్. పూజారి గట్టు నరసయ్య. మాజీ చైర్మన్ ఆగబోయిన సదానందం. గట్టి హరీష్. రణధీర్ నవీన్ శ్రీకాంత్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బిబి చారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**భూపాలపల్లి రూరల్, జనవరి 28, ప్రభాతవార్త:**



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బేతోజు భరత్ కుమార్ చారి ఇటీవలే గుండెపోటుతో మరణించగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆయన వెంట మాజీ జెడ్పిటిసి లట్ట రాజబాబు, జక్కు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవానికి పెద్దికి ఆహ్వానం

**ఖానాపురం, జనవరి 28, ప్రభాతవార్త**



శ్రీ స్వయంభు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ పగడాల వెంక టేశ్వర స్వామి కళ్యా ణ మహోత్సవ కార్య క్రమానికి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని ఖానాపురం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాడ్రాజు వెంకన్న ఆహ్వానించారు. ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలోని ప్రఖ్యాత, ప్రాచీన ఆలయం శ్రీ పగడాల వెంకటేశ్వర స్వామి కళ్యాణం సోమవారం రోజున నిర్వహించే కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక అందించారు. ఖానాపురం మండలం సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, బానోత్ వీరన్న, బాధవత్ జ్యోతి బాలకిషన్, ఆబోతు శ్రీలతఅశోక్, లకావత్ వసంత ప్రవీణ్, కూస విమల లింగమూర్తి, యూత్ అధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మేడారంలో ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్‌లు

**భక్తుల భద్రతకు 40 మొబైల్ అంబులెన్స్‌ల ఏర్పాటు.**





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా భక్తులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్ సేవలను విస్తృతంగా ఏర్పాటు చేసింది.మేడారం జాతర ప్రాంతమంతటా మొత్తం 40 ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్‌లను వివిధ కీలక ప్రాంతాల్లో మోహరించారు. భారీ రద్దీ ఉన్న ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకుని వైద్య సహాయం అందించేందుకు వీలుగా ఈ బైక్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ మొబైల్ 108 సేవల ద్వారా జ్వరం, తలనొప్పి, వాంతులు, అలసట వంటి స్వల్ప ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న భక్తులకు తక్షణ ఫస్ట్ ఎయిడ్‌తో పాటు అవసరమైన ప్రాథమిక మందులు అందిస్తున్నారు.అలాగే, పరిస్థితి విషమంగా ఉన్న సందర్భాల్లో భక్తులను వెంటనే సమీప ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలిపారు. జాతర కాలమంతా ఈ సేవలు నిరంతరంగా అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు.భక్తుల భద్రత, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పగడ్బందీ చర్యలు చేపట్టింది.

## మేడారం జాతరకు మూడు రోజులు సెలవులు ప్రకటించాలి.

**భూక్య జంపన్న,బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు.**




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్కసారక్క జాతర సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలకు 3రోజులు సెలవులు ప్రకటించాలనీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ములుగు జిల్లాలో జరుగుతున్న గిరిజన ఆదివాసుల ఆరాధ్య దైవం శ్రీ సమ్మక్క సారల్లమ్మ మేడారం మహా జాతర కుంభమేళా నేటి నుండి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలాకు ఒక్క రోజే సెలవు ప్రకటించడం ఏమిటని, 3 రోజులు ప్రకటించాలనీ భూక్య జంపన్న అన్నారు.ఇప్పటికే ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు సెలవులు ప్రకటించాయని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ సమ్మక్క సారల్లమ్మ జాతర కి వెళ్లే వారికోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా కుటుంబసమేతంగా వెళ్ళి వనదేవతల దర్శనం చేసుకునే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక రోజు, ములుగు జిల్లా వ్యాప్తంగా 3 రోజుల సెలవులు అధికారికంగా ప్రకటించిన విషయం గుర్తించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా పాఠశాలలకు ఒక్క రోజే సెలవులు ఇవ్వడం ఏంటనీ భూక్య జంపన్న ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు 3 రోజులు సెలవులు ఇవ్వాలని ప్రభుత్వానికి కోరారు..

# భక్తులకి నిరంతరాయ విద్యుత్ సేవలే లక్ష్యం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.





దక్షిణాది కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జన జాతరకు సుమారు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా. ఈ క్రమంలో వనదేవతల దర్శనానికి వచ్చే భక్తులకు విద్యుత్ పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సత్వర చర్యలు తీసుకుంటూ మిరుమిట్లు గొలిపేలా వెలుగుల మేడారంగా తీర్చిదిద్దింది ఎన్పీడీసీఎల్ . వెలుగుల జిగేల్ మనేలా తీర్చిదద్దిన మేడారంకు అధికారులు, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది నిత్యం రౌండ్ ది క్లాక్ విధులు నిర్వహిస్తున్నారు.ఇద్దరు డైరెక్లర్లు టి.మధుసూదన్, వి.మోహన్ రావు. చీఫ్ ఇంజనీర్లు కె. రాజు చౌహాన్, ఆశోక్ పర్యవేక్షణలో నలుగురు సూపరిండెంట్ ఇంజనీర్లు, ఏడుగురు డివిజన్ ఇంజనీర్లు, 30 మంది అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్లు 150 నుంది. 500 మంది ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఉద్యోగులు మూడుబ్యాచ్లో 30 మంది చొప్పున విధులు నిర్వహిస్తున్నారు. వీరు తమకు కేటాయించిన ప్రాంతాల్లో లైన్ పెట్రోలింగ్ చేస్తూ లోపాలను గుర్తిస్తూ సరి చేస్తారు. రాత్రి, పగలు లేకుండా అహో రాత్రులు కష్టపడుతూ విధులు నిర్వర్తిస్తూ భక్తులకు విద్యుత్ పరంగా ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారు. ఎప్పటికప్పుడు లోడ్ మానిటరింగ్ చేస్తూ , విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ట్రాన్స్ఫార్మర్లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేశామని డైరెక్టర్లు టి.మధుసూదన్, వి.మోహన్ రావు పత్రికా ప్రకటన ద్వారా తెలియయజేశారు.

## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ నామినేషన్ స్వీకరణ కేంద్రంను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా అమలు**

**నల్గొండ. ప్రభాతవార్త. ప్రతినిధి .జనవరి 28** నల్లగొండ జిల్లాలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు - 2026ను దృష్టిలో ఉంచుకొని, నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో పక్కన ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో అమలులో ఉన్న ఏర్పాట్లు, అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు అనుసరిస్తున్న విధానం, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, క్యూలైన్లు, పోలీస్ బందోబస్త్, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులు మరియు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 100 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాల్సిందేనని, అనుమతి లేకుండా గుంపులుగా చేరడం, నినాదాలు చేయడం, జెండాలు, బ్యానర్లు ప్రదర్శించడం, ర్యాలీలు నిర్వహించడం వంటి చర్యలకు అవకాశం లేదని స్పష్టం చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలుగా పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద మరియు పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా, ప్రత్యేక గస్తీ బృందాల ఏర్పాటు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ అవసరమైనప్పుడు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.నామినేషన్ ప్రక్రియ మొత్తం శాంతియుతంగా, పారదర్శకంగా, భయరహిత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు, అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని, ఎన్నికల నియమాలను గౌరవించాలని ఆయన కోరారు.ఈ పరిశీలన కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి,ఎస్.బి సీఐ రాము, 2 టౌన్ ఎస్ఐ సైదులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పగిడిద్దరాజుకు ఘన స్వాగతం పలికిన పసర గ్రామ వాసులు

గోవిందరావుపేట ప్రభాతవార్త



గంగారం మండలం,పోనుగుండ్ల నుంచి సాయంత్రం ఐదు గంటలకు బయలుదేరిన పగిడిద్దరాజు లక్ష్మీపురం గ్రామానికి చేరుకున్నారు. ఆ క్రమంలో మెద్దులగూడెం పసర గ్రామాల మీదుగా మేడారానికి తరలి వెళ్లారు. ఈ క్రమంలో గ్రామ గ్రామాన ప్రజలు ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున కదిలి వెళ్లి స్వాగతం పలికారు. డప్పు చప్పులతో శివసత్తుల పూనకాల మధ్య పగిడిద్దరాజుకు ఆప్యాయ స్వాగతం పలికారు.

## జంపన్న వాగులో వ్యక్తి మృతి.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



మేడారం జంపన్నవాగులో స్నానం కోసం దిగిన ఓ భక్తుడు నీటి ప్రవాహంలో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన జాతరలో పాల్గొన్న భక్తుల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.మంచిర్యాల జిల్లాకు చెందిన కిరణ్ (45) అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం అమ్మవార్ల దర్శనానికి మేడారం వచ్చాడు. జంపన్నవాగులో పుణ్యస్నానం ఆచరించేందుకు వాగులోకి దిగిన సమయంలో నీటిలో గల్లంతయ్యాడు. కళ్లముందే జరిగిన ఘటనతో కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల భక్తులు షాక్కు గురయ్యారు.

## ఉపాధి హామీ నర్సరీ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**ప్రతి గ్రామంలో 100 మంది ఉపాది హామీ కూలీలను పెంచాలి**

**జిల్లా డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి**

**పెద్ద అడిశర్ల పల్లి,28 జనవరి ప్రభాతవార్త:** నర్సరీల పనుల్లో నిర్లక్ష్యం చేయవద్దని, ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులను వేగవంతంగా చేపట్టాలని డిఆర్డిఏ పి డి శేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఏపల్లి మండల కేంద్రంలోని నర్సరీ పనులను బుధవారం నాడు ఆయన పరిశీలించారు. అనంతరం మండలంలోని 25 గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు,నర్సరీ పనుల పురోగతి గురించి ఉపాధి సిబ్బందిని అడిగి తెలుసుకొని,వారికి పలు సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల్లో బ్యాగు ఫిల్లింగ్ త్వరగా పూర్తి చేసి అందులో అవసరమైన మొక్కలు నాటి పెంచాలని సూచించారు, మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు, ప్రతి గ్రామం నుంచి 100 మంది కూలీలు పనులకు వచ్చే విధంగా చూసుకోవాలనే ఉన్నారు, పనుల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది, మండల స్థాయి అధికారులు గ్రామాల్లో సందర్శించి ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో వచ్చే విధంగా చూసుకోవాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ చంద్రమోళి, ఏపీవో శ్రీనివాస్,ఇన్చార్జి ఈసీ దశరథ్ రెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్లు అంజయ్య, ధరంసింగ్ ఫీల్డ్ అసిస్టెంట్ నగేష్ పాల్గొన్నారు,

## సొంత గూటికి చేరిన నాయకులు

**పరకాల జనవరి 28 (ప్రభాత వార్త)**

పరకాల పట్టణం 1వ వార్డుకు చెందిన సీనియర్ నాయకులు బండారి సుగుణాకర్, 5వ వార్డుకు చెందిన యాట ప్రశాంత్ లు బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలపై నమ్మకంతోనే తాము తిరిగి సొంత గూటికి చేరుతున్నామని చేరిన నాయకులు తెలిపారు. అనంతరం ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. అభివృద్ధి పనులు చేయడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. పట్టణంలో సమస్యలు పేరుకుపోతున్నా వాటి పరిష్కారానికి సరైన చర్యలు లేకపోవడం ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. ఎన్నికల



సమయంలో మహిళలకు రూ.2500, పెన్షన్లు, తులం బంగారం, పంట బోనస్ వంటి హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలిచి భారీ మెజారిటీతో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులోనూ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియాలో తెలంగాణ ముందంజలో నిలవాలి

**ప్రభాతవార్త సుబేదారి**

:కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న ప్రథమ ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్ లో తెలంగాణ క్రీడాకారులు ముందంజలో నిలవాలని హనుమకొండ జిల్లా క్రీడలు యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం హనుమకొండ జవహర్లాల్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్ ఎంపిక పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైబల్స్ లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి అంతర్జాతీయ ప్రమాణాలతో శాస్త్రీయ శిక్షణ అందించాలనే ఉద్దేశంతో స్పోర్ట్స్ అథారిటీ ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని తొలిసారిగా గిరిజనులకు ప్రత్యేకంగా క్రీడలు నిర్వహించడంతో భవిష్యత్తులో ఎక్కువ సంఖ్యలో యువత క్రీడల పట్ల ఆకర్షితులవుతారన్నారు. అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాంశంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయస్థాయిలో జరిగే ఎంపిక పోటీలకు ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 300 మంది క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. 33 సంవత్సరాల పాటు రెజ్లింగ్ కోచ్ గా పనిచేసి



ఇటీవల పదవి విరమణ పొందిన కొండ నరసింగరావును జిల్లా క్రీడల అధికారి అశోక్ కుమార్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి, తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు అహ్మద్ జాబ్రీ, అస్లాం, స్విమ్మింగ్, రెజ్లింగ్ కార్యదర్శులు స్వామి చరణ్,మహ్మద్ కరీం, సీనియర్ రెజ్లింగ్ కోచ్ నరసింగరావు, ఆయా క్రీడల ఎంపికల కమిటీ బాధ్యులు శ్రీమన్నారాయణ, మూడ్ జైపాల్, నవీన్, సంపత్ సహా డిఎస్ఏ కోచ్ లు , వ్యాయామ విద్య ఉపాధ్యాయులు , క్రీడాకారులు పాల్గొన్నారు.

## భక్తి పరవశం లో మునిగిన అగ్రంపాడు

**ఆత్మకూర్ ప్రభాతవార్త జనవరి 28**

మినీ మేడారం గా ప్రసిద్ధిగాంచిన అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతర మహా ఘట్టం బుధవారం మొదలైంది. భక్తజన సందోహం మధ్యన ముందుగా పూజారులు సాంప్రదాయ బద్ధకంగా పసుపు కుంకుమలను, ఘటం వరాల కుండలని, వనాన్ని గద్దెలకు తీసుకొచ్చారు. సారలమ్మ పూజారి గుల్లపెల్లి సాంబశివరావు ఇంటి నుండి సారలమ్మను భాజా భజంత్రీలు డప్పు చప్పులు శివసత్తుల పూనకాలు భక్తజన సందోహం మధ్యన గద్దెకు తీసుకొచ్చారు. ఎదురుకోళ్లు ఎగురవేసి సా రలమ్మను భక్తులు పొర్లుదండాలు పెట్టి అమ్మవారిని దర్శించుకున్నారు. దీంతో భక్తి పరవశ్య లో భక్తులు మునిగితేలారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కొబ్బరికాయలు పసుపు కుంకుమలు నిలువెత్తు బంగారంతో వనదేవతలను దర్శించుకున్నారు.జాతరలో విస్తృతంగా వైద్య సేవలు: ఈసారి జాతరలో ఆత్మకూర్ మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన నేతృత్వంలో సుమారు 50 మంది వైద్య బృందం సేవలందిస్తున్నారు. జాతరలో సంరక్ష ఆసుపత్రి వారు



భక్తుల కోసం ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. పోలీస్ శాఖ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి విస్తృతంగా సేవలందిస్తున్నారు. జాతర ప్రత్యేక అధికారి ఆర్డీవో నారాయణ తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు భక్తులకు సేవలు అందిస్తున్నారు. జాతరలో మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి మాజీ చైర్మన్ బోరిగం స్వామి చైర్మన్ వంచ రంగారెడ్డి, అగ్రంపాడు సర్పంచ్ గంగుల మహేందర్ ఈవో నాగేశ్వరరావు పూజారులు జాతరలో విస్తృతంగా పర్యవేక్షి స్తున్నారు.

## అమ్మవారిపేటలో ప్రారంభమైన చిన్న మేడారం జాతర

**కాజిపేట్ జనవరి28(ప్రభాతవార్త)**

కాజీపేట మండలం అమ్మవారి పేటలో చిన్న మేడారం జాతర భక్తులు జయ జయధ్వానాల మధ్య బుధవారం సాయంత్రం ప్రారంభమైంది. మొదటి రోజు కీలక ఘట్టమైన సారలమ్మ ఆగమనం నేపథ్యంలో అమ్మవారిపేట చిన్న మేడారం మొత్తం భారీ జనంతో నిండిపోయింది. సారలమ్మ అమ్మవారిని పూజారులు డోలు, వాయిద్యాలతో తోడ్కొని వచ్చి గద్దెలపై ప్రతిష్ఠించారు. పగిడిద్దరాజు, గోవిందరాజులనూ గద్దెలపై కొలువు దీర్చారు. ఈ కార్యక్రమంలో మడికొండ ఇన్స్పెక్టర్,





పుల్యాల.కిషన్, ఎస్సై,పి.రాజకుమార్, ఎస్సై, జె.రాజబాబు, తోటి, సిబ్బంది,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర సందర్భంగా రద్దు చేయబడిన బస్సులుఏటీఎం హనుమకొండ బస్టాండ్ మల్లేశం

జనవరి 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:మేడారం జాతర సందర్భంగా ది. 28 01 2026 నుండి 01 02 2026 వరకు ఈ క్రింది బస్సులు రద్దు రద్దు చేయబడ్డాయని మేడారం జాతర స్పెషల్ ఇంచార్జ్ హన్మకొండ బస్టాండ్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ మల్లేశం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రధానంగా సిద్దిపేట ఎక్స్ప్రెస్, దేవరుప్పుల, తమ్మడపల్లి ( జి), పిసర, వేలేరు, ఫతేపూర్, ఎర్రబెల్లి, రాయగూడెం, దండేపల్లి, తాటికొండ తదితర బస్సులు రద్దు చేయబడ్డావని హనుమకొండ బస్టాండ్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ మల్లేశం ప్రకటనలో తెలియజేశారు. కావున ఆ రూట్ లో వెళ్లే ప్రయాణికులు గమనించవలసిందిగా కోరారు.

## మూడు రోజులపాటు కొనసాగనున్న మహా అన్నదాన సేవా కార్యక్రమం

**ఆత్మకూరు, ప్రభాతవార్త జనవరి 28**



:మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు వెళ్లే భక్తుల ఆకలి తీర్చేందుకు ఆత్మకూరు మండల కేంద్రంలో ఉచిత అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. ప్రముఖ దాత వెనిశెట్టి శశిధర్ ఆధ్వర్యంలో, సూర్య మెస్ సౌజన్యంతో కెనరా బ్యాంక్ పక్కన ఈ నెల 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు భోజనం అందిస్తున్నారు.మేడారం వెళ్లే, తిరిగి వచ్చే భక్తులు ఈ అన్నదాన సేవను సద్వినియోగం చేసుకుంటూ నిర్వాహకులను అభినందిస్తున్నారు. ప్రయాణ అలసట, రద్దీ, ఖర్చుల భారం మధ్య ఈ ఉచిత భోజనం భక్తులకు ఎంతో ఊరటనిస్తోంది. వరుసగా మూడో ఏడాది కూడా అన్నదానాన్ని నిరంతరాయంగా నిర్వహించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలుస్తోంది. సేవయే పరమార్థమనే భావనతో వెనిశెట్టి శశిధర్ స్వయంగా కార్యక్రమాన్ని పర్యవేక్షి స్తున్నారు.

## తొలి రోజు 5 నామినేషన్లు

**పరకాల జనవరి 28 (ప్రభాత వార్త )**



పరకాల పురపాలక సంఘం ఎన్నికల్లో భాగంగా అధికారులు నామినేషన్లు స్వీకరించారు. తొలి రోజైనా బుధవారం ఐదు నామినేషన్లు దాఖలు చేశారు. మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ అవార్డు నుండి నల్లెల్ల అనిల్ కుమార్ (కాంగ్రెస్ ), 20వార్డు నుంచి పాలకుర్తి తిరుపతి (బీజేపీ ), 11వ వార్డు నుంచి మార్త రాజభద్రయ్య (బీజేపీ ), 16 వ వార్డు నుంచి వీర్ల శంకర్ ( కాంగ్రెస్), 18వ వార్డు నుంచి ఒంటేరు కోమల (స్వతంత్ర) లు నామినేషన్ వేశారు. మొత్తం 22 వార్డులకు గాను కేంద్రాల్లో నామినేషన్లను బ్రతికేయ పార్టీలు చూసుకోవడంతో ఇంకా నామినేషన్ల ప్రక్రియ వేగవంతం కాలేదు.అలాగే అభ్యర్థులకు కావాల్సిన నో డ్యూ సర్టిఫికెట్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులకు కావాల్సిన నో డ్యూ సర్టిఫికెట్లు ఇవ్వడానికి సమయం పడుతుండటంతో అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా నో డ్యూ సర్టిఫికెట్ల జారీ చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు. నామినేషన్ స్వీకరణ సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల సెంటర్ల వద్ద నిషేధాజ్ఞలు ఉన్నందున ఎక్కువమంది గుమిగూడకుండా ఉండే విధంగా పోలీసులు పర్యవేక్షణ చేస్తున్నారు.

# గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి




ధర్మసాగర్ జనవరి 28 (ప్రభాతవార్త):
గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.రాజ్ కుమార్ అన్నారు. ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరంలో మూడో రోజులో భాగంగా బుధవారం గ్రామములో 1వ వార్డు 4 వ వార్డు దేవాలయం పరిసర ప్రాంతాలు ఆ వీధిలో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తా చెదారం పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది.గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న గ్రామంలో వీధిలో శుభ్రం చేయడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరి శెట్టి సుధాకర్ మరియు బెరే మధుకర్ వార్డ్ మెంబర్ కొలిపాక స్వామి గ్రామ పెద్దలు పాల్గొన్నారు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (కో ఎడ్యుకేషన్) హనుమకొండ ఆంగ్ల ఉపన్యాసకులు అరుణ్ ప్రభాత్ ఎన్ ఎస్ ఎస్ శీతాకాల శిబిరం ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో మిగతా విద్యార్థుల కంటే ఎన్ఎస్ఎస్ వాలింటర్స్ కొంత ప్రత్యేకత ఉంటుందన్నారు. వీరంతా ఏమీ ఆశించకుండా స్వచ్ఛందంగా సహాయం చేయడంలో ముందుండే వాలంటీర్స్ అని అన్నారు.వీరంతా గ్రామానికి సేవ చేసి గ్రామ ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలన్నారు.మూఢనమ్మకాలపై అవగాహన కల్పించాలన్నారు. నిరక్షరాస్యత నిర్మూలనకు పాటుపడాలి అన్నారు.

## సాఫ్ట్ బాల్ క్రీడాకారుడికి ఆర్థిక చేయూతను అందించిన ధర్మసాగర్ గ్రామ యువత పూర్వ విద్యార్థులు



ధర్మసాగర్ జనవరి 28 (ప్రభాతవార్త ):
జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ధర్మసాగర్ లో పదవ తరగతి చదువుతున్న కార్తీక్ జిల్లా రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో రాణించి మార్చి మొదటి వారంలో చత్తీస్ గడ్ రాష్ట్రంలో జరగబోయే జాతీయస్థాయి చాంపియన్షిప్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టు లో సభ్యుడుగా ఎంపికయ్యాడు. ఈ పోటీలలో పాల్గొనేందుకు వీలుగా ధర్మసాగర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు బొడ్డు ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ యువకులు చంద్రశేఖర్ చిలుక ప్రశాంత్ మాచర్ల కుమార్ నక్క శీను కొలిపాక అశోక్ కౌశిక్ లతోపాటు 4 వార్డ్ మెంబర్ కొట్టె భానుచందర్ 14వ వార్డు మెంబర్ బొడ్డు రఘు తదితరులు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన క్రీడలకు భరోసా సదస్సు నిర్వహించారు. కార్తీక్ కు స్పోర్ట్స్ షూస్ మరియు 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అలాగే ఈ పాఠశాల పూర్వ విద్యార్థి భారత రాష్ట్ర సమితి నాయకులు గుడి వెనుక దేవేందర్ తన తోటి పదవ తరగతి బ్యాచ్ మిత్రులు చిలుక రవీందర్ జలంధర్ సమక్షంలో కార్తీక్ కు 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరంతా పాఠశాల విద్యార్థుల క్రీడలు సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యాభివృద్ధికి గ్రామ యువతగా పూర్వ విద్యార్థులుగా సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత రాజమ్మ రామకృష్ణ రమ్యశ్రీ విద్యార్థులుపాల్గొన్నారు.

## 12న సార్వత్రిక సమ్మె లేబర్ కోడ్స్, విబి రాంజీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్తు సవరణ బిల్లుల రద్దుకై కార్మిక సమరభేరి



జనవరి 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :
కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు వ్యవసాయ కూలీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు, ఏఐటీయూసీ,ఐఎన్టి యుసి, ఏఐసిటియు కార్మిక సంఘాల సంయుక్త సమావేశం నిర్ణయించింది. బుధవారం హనుమకొండ లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో టి. ఉప్పలయ్య అధ్యక్షతన కార్మిక సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాసరావు, ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు కస్తూరి రవి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా హక్కులను కాయరాదమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందని ఒక వైపున ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రూపాయల రాయితీలను ఇచ్చిందని వారు విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతూ అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడులను అమలు విద్యుత్తు సవరణ చట్టం విత్తన బిల్లు, విబిజీ రాంజీ చట్టం, భీమా రంగంలోకి 100 శాతం విదేశీ పెట్టుబడులకు సంబంధించిన అనుమతి ఇచ్చి అనురంగంలోకి ప్రవేట్ కంపెనీలకు అనుమతి చట్టం చేసిందని వారు తీవ్రంగా విమర్శించారు. విద్యుత్తు ఉత్పత్తి రాజ్యాంగ వృత్య రాష్ట్ర జాబితాలోనిది ఇంతకాలం రాష్ట్రాల పోరాటం వల్ల కేంద్రం చట్టం చేయలేదు. గత పార్లమెంటు సమావేశాల్లో విద్యుత్ సవరణ చట్టం 2025ను ఆమోదించింది, ఈ చట్ట ప్రకారం ఇకనుండి విద్యుత్ ఉత్పత్తి సరఫరా పంపిణీ బాధ్యతలు కేంద్రం చూస్తుంది దీంతో విద్యుత్ చార్జీలు కేంద్రమే విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ద్వారా నిర్ణయించడంతో స్మార్ట్ మీటర్లు పెట్టి ముందుగానే తారీకు వసూలు చేస్తారని మండిపడ్డారు. మోదీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 4వ తేదీన హనుమకొండలో కార్మిక సంఘాలు అన్నీ కలిపి జిల్లా సదస్సును నిర్వహిస్తామని దీనిని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు దాసరి నరేష్, బత్తిని సదానందం గౌడ్, గుంటి రాజేందర్, సోమగోటి రాజగోపాలాచారి లు పాల్గొన్నారు.

## ప్రజలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

ఆర్డీఓ డాక్టర్ నారాయణ

పరకాల జనవరి 28 (ప్రభాత వార్త )
ప్రజలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ నారాయణ సూచించారు. బుధవారం పరకాల పట్టణంలోని గాయత్రి అర్బన్ ఆపరేటివ్ బ్యాంకు నూతన శాఖను ఆయన పరకాల ఏసిపి చిర్ర సతీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ కామెడీ అంజయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాల కింద ప్రారంభమైన గాయత్రి బ్యాంక్ 3978.75 కోట్ల వ్యాపారాన్ని సాధించి 50 కి పైగా బ్రాంచ్ లతో తెలంగాణలోని కోఆపరేటివ్ బ్యాంకుల్లో అతిపెద్ద బ్యాంకు గా అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ హెడ్ వనమాల వనిత, బ్రాంచ్ హెడ్ వెంగల రమేష్, కరీంనగర్ రీజినల్ హెడ్ వంశీకృష్ణ, వరంగల్ ఏబీఎస్ జాటోతు కృష్ణ, ఖమ్మం రీజినల్ ఏబీఎస్ సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కావేరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ పునః ప్రారంభం

భీమదేవరపల్లి: జనవరి 28 (ప్రభాతవార్త)
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ లో కావేరి భాస్కర్ రావు చారిటబుల్ ఫౌండేషన్ సహకారము తో మినరల్ వాటర్ ప్లాంట్ కావేరి సీడ్స్ అధినేత గుండవరపు భాస్కరరావు చేతుల మీదుగా పునః ప్రారంభం చేశారు.ప్రజల పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఈ వాటర్ ప్లాంట్ ని కావేరి సీడ్స్ ఎం డి భాస్కర్ రావు 5,50,000 రూపాయలు వెచ్చించి తన సొంత ఖర్చులతో పునఃనిర్మాణం చేపట్టి తన చేతుల మీదుగా వాటర్ ప్లాంటు ను ప్రారంభోత్సవం చేసి ప్రజలకు అంకితం చేశారు.భాస్కర్ రావు మాట్లాడుతు రానున్న ఐదు సంవత్సరాల లో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పడముతో గ్రామస్థులు సంతోషం వ్యక్త చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్,ఉప సర్పంచ్ బొడిగె శ్రీనివాస్, వార్డు సభ్యులు, మాజీ ఎంపీపీ లు, మాజీ సర్పంచ్ లు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## 28న ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్ కు ఎంపిక

ప్రభాతవార్త సుబేదారి
:వచ్చేనెల 15వ తేదీన చత్తీస్గఢ్ రాష్ట్రంలో జరగనున్న ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్ లో పాల్గొనే తెలంగాణ క్రీడాకారులను ఈనెల 28న ఎంపిక చేయనున్నట్లు హనుమకొండ జిల్లా క్రీడలు యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఉదయం 10 గంటల నుండి ఈ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్ , రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాంశాలలో సీనియర్స్ కేటగిరీలో మొదటి దశ ఎంపికలు నిర్వహిస్తారు. అథ్లెటిక్స్ లో 16 స్విమ్మింగ్లో 14, వెయిట్ లిఫ్టింగ్ లో 13, రెజ్లింగ్ లో 18, ఆర్చరీలో 17 సంవత్సరాల కనీస వయసు కలిగిన వారు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు అన్నారు. రాష్ట్రంలోని ఉత్సాహవంతులైన ట్రైబల్ క్రీడాకారులు తమ ఒరిజినల్ పుట్టిన తేదీ/ ఆధార్, కులం సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు. ఈ ఎంపికలకు సంబంధించి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పలువురు కోచ్ లను నియమించినట్లు చెప్పారు.

## ఉదయ్పూర్లో పోతారాజు అశోక్ కు కాంస్య పతకం

పరకాల జనవరి 28 (ప్రభాత వార్త)
ఉదయ్పూర్లో ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా ఫైర్ సర్వీస్ కంట్రోల్ బోర్డు మీట్-2026లో 5 కిలోమీటర్ల పరుగుపందెం విభాగంలో పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన పోతరాజు అశోక్ కాంస్య పతకం సాధించారు.దేశవ్యాప్తంగా పాల్గొన్న ప్రతిభావంతుల మధ్య అశోక్ ఈ విజయాన్ని సాధించడం గర్వకారణమని గ్రామస్తులు తెలిపారు. క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన వల్లే ఈ స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు.ఈ ఘనత పట్ల నాగారం గ్రామ ప్రజలు, స్నేహితులు అశోక్కు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఫోకస్, పరకాలపై కేంద్రీకర II మందితో ఎన్నికల ఇంచార్జ్ల నియామకం

జనవరి 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :
మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ పరకాల మున్సిపాలిటీపై ప్రత్యేక దృష్టి సారించింది. టీపీసీసీ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పరకాల మున్సిపాలిటీకి ఎన్నికల ఇంచార్జ్లను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 11 మందితో కూడిన ఎన్నికల ఇంచార్జ్ల జాబితాను ఆయన విడుదల చేశారు. పార్టీ గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావాలని, ప్రజా ప్రభుత్వంతో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ చేరవేయాలని ఇనగాల స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని బలపరచేలా వ్యూహాత్మకంగా పనిచేసి, పరకాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ఇంచార్జ్లు పని చేయాలని ఆయన సూచించారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమని, సమన్వయం, క్రమశిక్షణతో ముందుకెళ్లినప్పుడే విజయం సాధ్యమవుతుందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పేర్కొన్నారు.ఇంచార్జ్ల జాబితా వివరాలుబంక సంపత్ (వరంగల్ పశ్చిమ)నాయిని లక్ష్మా రెడ్డి (వరంగల్ పశ్చిమ)బంక సరళ (వరంగల్ పశ్చిమ)పెరుమాండ్ల రామకృష్ణ (పరకాల)ఎనుకోటి నాగరాజు (వరంగల్ పశ్చిమ)బిళ్ళ ఉదయ్ కుమార్ రెడ్డి (వర్ధన్నపేట)తంగళ్లపల్లి తిరుపతి (వర్ధన్నపేట)దేవరకొండ అనిల్ కుమార్ (వర్ధన్నపేట)బత్తుల స్వాతి (వర్ధన్నపేట)మేడిపెల్లి మదన్ (వర్ధన్నపేట)గోలి రాజేశ్వర్ రావు (హుస్నాబాద్)

కాజీపేట్ జనవరి28(ప్రభాతవార్త)

**అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మల జాతరలో అపశృతి**

అమ్మవారిని తీసుకొస్తున్న క్రమంలో టపాసులు పేల్చడంతో నిప్పురవ్వలు గుట్టలో పడి అగ్ని ప్రమాదం. భారీగా మంటలు

# పిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

**వరంగల్ సిటి జనవరి28 ప్రభాతవార్త**

వరంగల్ పాత బీటు బజార్లో ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని కిరాణం బెల్లం అసోసియేషన్ యజమానులు బ్రహ్మదేవర వేణు, మాదారపు సదాశివుడు లకు ఆల్ షాప్ గుమస్తాల సంఘం పక్షాన ఏ ఐ సి టి యు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ షాప్ గుమాస్తాల సంఘం జిల్లా అధ్యక్షులు ఏఐసిటీయు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి పాల్గొని మాట్లాడారు. గత 100 సంవత్సరాల క్రితం బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక త్యాగాలు చేసి హక్కులను



సాధించుకోవడం జరిగిందన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చి కార్పొరేటు ప్రయోజనాల కోసం ఈ కోడ్స్ ను అమలు అమలు చేస్తుందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న దేశవాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పాత బీటు బజార్ లోని కార్మికులు కొరకు సమ్మెలో పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బావు రామస్వామి మనోహర్ రాము వెంకటేశ్వర్లు మహాత్మ ప్రత్యూష సారంగం మహేష్ వేణు ఆనంద్ రమేషు అనూష జలీల్ తదితరులు పాల్గొన్నారు

## గీసుగొండలో నర్సరీ పనులు ప్రారంభం

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ మండల కేంద్రంలోని నర్సరీ పనులను స్థానిక సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఖీవీరగోని రాజ్‌కుమార్ ఖిబుధవారం ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున అందించాలనే లక్ష్యంతో పండ్లు, పూలు ఇచ్చే వివిధ రకాల మొక్కలను నర్సరీలో పెంచేందుకు ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో రోడ్ల కిరువైపులా, ప్రభుత్వ స్థలాలతో పాటు కార్యాలయ ఆవరణల్లో మొక్కలు నాటేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. 2026-27 సంవత్సరానికి గాను 50 వేల మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాజ్‌కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చంద్రకాంత్, పంచాయతీ కార్యదర్శి పోలు రాజేంద్రప్రసాద్, ఈసీ శ్రీలత, టీఏ సుష్మ, ఉప సర్పంచ్ కోట ప్రమోద్, రాజేష్, రాజేంద్ర, షరీఫ్, అలీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువుకు అండగా ఉపాధ్యాయురాలు

గీసుగొండ ప్రభాతవార్త.



జెడ్పిహెచ్ఎస్ గంగదేవిపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న "అరుకాల స్వరూప రాణి "(స్కూల్ అసిస్టెంట్ - సోషల్ స్టడీస్) ఆదర్శప్రాయమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న ప్రాథమిక, ఉన్నత తరగతుల విద్యార్థిని-విద్యార్థులకు సుమారు రూ.30,000 విలువైన పుస్తకాల బ్యాగులను ఆమె అందజేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన సహకారం అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఆమె సేవాభావాన్ని అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయురాలిగా స్వరూప రాణి ఆదర్శంగా నిలిచారని వారు పేర్కొన్నారు.

## ది స్కౌట్స్ గైడ్స్ ఆర్గనైజేషన్‌లో ఉద్యోగ అవకాశాలు

**వరంగల్ సిటి జనవరి28 ప్రభాతవార్త**

ది స్కౌట్స్ !! గైడ్స్ ఆర్గనైజేషన్(ఖీబివీ) లోస్కౌట్ మాస్టర్ల పోస్టుల భర్తీ కోసం జిల్లాలోని మండలాల వారీగా ది స్కౌట్/గైడ్స్ ఆర్గనైజేషన్ లో పనిచేయడానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వరంగల్ జిల్లా ఇంచార్జి బానేష్ జాడి తెలిపారు. ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటల నుండి ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రం 5గంటల వరకు విద్యారణ్యపురి, కాకతీయ యూనివర్సిటీ బైపాస్ రోడ్డు, హన్మకొండలో గల వరంగల్ జిల్లా కార్యాలయంలో అర్హత గల అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్హతలు ఏదైనా డిగ్రీ పాస్ అయి ఉండాలి. వయస్సు 18 నుండి 30 ఏళ్ల మధ్య ఉండాలి. స్త్రీ, పురుషులు ఇద్దరు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. వేతనం నెలకు రూ.15,000. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎస్ జి ఓ జిల్లా కమిషనర్ సూచించారు. మరిన్ని వివరాలకు క్రింది నెంబర్ ని సంప్రదించవచ్చు. సెల్: 9652695670.

## కారెక్కిన కాంగ్రెస్ నాయకులు

### పార్టీ కండువ కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి దయాకరరావు

**వర్ధన్నపేట/వరంగల్ జనవరి 28 ప్రభాతవార్త**



వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి బిఆరెస్ పార్టీలోకి చేరారు. బుధవారం కాంగ్రెస్ పట్టణ సీనియర్ నాయకులు గుజ్జ వీరన్న ఇతర నేతలను మాజీ మంత్రి దయాకరరావు పార్టీ కండువ కప్పి బి.ఆర్.ఎస్ పార్టీ లో ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి కేసీఆర్ కేటీఆర్ పాలనలోనే జరిగిందని తిరిగి బిఆరెస్ పార్టీ అధికారం లోకి రావాలంటే ప్రజలు కార్యకర్తలు నాయకులు బిఆరెస్ పార్టీలోకి రావాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం కట్టబెడితే కాలక్షేపానికే సరిపోతుందని అన్నారు. గ్రామాలు, తండాలు పంచాయితీలుగా మున్సిపల్ గా చేసిన ఘనత బిఆరెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. పట్టణ నాయకులు సిలివేరు కుమారస్వామి, మాజీ వైస్ ఛైర్మన్ ఎలెందర్ రెడ్డి, అంగోతు భిక్షపతి, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ లు మెట్టు శ్రీనివాస్, చింతల యాదగిరి, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి పాల్గొన్నారు.

## గద్దెలకు చేరుకున్న సారలమ్మ

**మొగుళ్లపల్లి, జనవరి 28, ప్రభాత వార్త:**



మొగుళ్ల పల్లి మండలంలో ని ముల్కలపల్లి మొగుళ్లపల్లి గ్రామాల మధ్యనున్న జరిగే మినీ సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా బుధవారం సాయంత్రం జాతర ప్రత్యేక పూజరులు ధనసారి సాంబరావు, గట్టయ్యలు ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు చప్పులతో సారలమ్మకు గద్దెకు తీసుకోచ్చారు.

# వరంగల్ వార్త

## పేదల బతుకులు మారేది ఎప్పుడు, నీడలేని నిరు పేదలకు గూడు దొరికేది ఎప్పుడు?

### ఎంసిపిఐ(యు)

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ మండలంలోని ఎం సి పీ ఐ (యు) మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదల కొరకు అమరజీవి "కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్" పేరుతో గీసుగొండలో "ఓంకార్ నగర్ " గా నిర్మించబడిన కాలనీ 28 12026 నాటికి 4 సం: సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో "గూడ సురేష్ " జెండా ఆవిష్కరణ చేశారు .నిలువ నీడలేని నిరుపేదలకు నిర్మించబడిన కాలనీలో నివసిస్తున్న పేద ప్రజలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయింది. ప్రజాపాలన అంటూ ప్రజలతో ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో నిరుపేదలకు అందవలసిన ఇండ్లు అర్హులకు అందట్లేదని కాంగ్రెస్ ప్రభుత్వమునకు తెలుపడం జరిగింది .తక్షణమే ప్రభుత్వ స్థలాలలో పేద ప్రజలు నిర్మించుకోబడిన ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే విధంగా అనుమతులు ఇవ్వాలని, వాటికి కావలసిన ఆర్థిక సహాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాలనీవాసులు వేడుకున్నారు. లేనిపక్షంలో మా పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలకు న్యాయం జరిగేంత వరకు ప్రజా ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈరోజు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఖి కనకం సంధ్య ఖి గ్రామ కమిటీ సభ్యులు పెండ్యాల మల్లయ్య ,రాజమోళి, ఖలీల్, సాంబశివుడు, జనార్ధన్, జక్కుల రాజు ,మహిళా కమిటీ సభ్యులు పెండ్యాల లలిత, యమున, తగిడి యమున, జగదాంబ ,అమ్మ రేగుల సౌందర్య, మల్లికాంబ, అనసూయ, కాంతమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## నూతన క్యాలండర్ ను ఆవిష్కరించిన జిల్లా విద్యా శాఖ అధికారి

**వరంగల్ సిటీ జనవరి 28 ప్రభాతవార్త**



గుర్తింపు పొందిన ఉపాధ్యాయ పండిత్ పరిషత్ సంఘం 2026 నూతన క్యాలండర్ ను వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు ఆవిష్కరించారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు కక్కెర్ల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో సంఘం సభ్యులు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికీ అపగ్రేడ్ కానీ పండితుల పోస్టులను తక్షణమే అపగ్రేడ్ చేయాలనీ డిమాండ్ చేశారు. 2025 చట్టాన్ని రద్దుచేసి అప్పటినుండి లాభ ధనాన్ని చెల్లించాలని అన్నారు. జీవో 317 ప్రకారం స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అన్నారు. ప్రాథమిక స్థాయిలో తెలుగు హిందీ ఇంగ్లీష్ పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలనీ అన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పుడు పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సూరం ఇంద్ర సేనారెడ్డి, ముత్యాల పరమేశ్వర్, వడ్లకొండ రాజ సులోచన, బోనగిరి అనిత, ఎల్లగొండ రాములు, కుంజి లక్ష్మయ్య, ముత్యాల రాజేందర్, గుగులోతు శ్రీను, సి.హెచ్ మంజు ప్రియ, బి.సుధారాణి, భీంశెట్టి లీన, బేతి వీరభద్రయ్య,, గుంటి స్వామి, బాటోతు స్వామి, దాసరి శ్రీధర్, కండ్ల కుంట ఉషారాణి, కుండోజ్వల నిర్మల, యెరువ వాణి, తుమ్మనపల్లి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై అబ్జర్వర్లతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు (అబ్జర్వర్), ఐఏఎస్ ఎ.నర్సింహారెడ్డి, అలాగే వ్యయ (ఖర్చులు) పరిశీలకులు (అబ్జర్వర్)యస్. జయశ్రీ బుధవారం జనగామ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి ఎన్నికల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్



పింకేష్‌కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణలో జరుపుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, పోలింగ్ నిర్వహణకు తీసుకుంటున్న ముందస్తు చర్యలను ఆయన అబ్జర్వర్లకు వివరించారు. రాష్ట్రఎన్నికల ఆదేశాలమేరకు పకడ్బందీ ఏర్పాటు చేపడుతున్నామని, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా, ప్రశాంతంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్నికల అనుభవం కలిగిన 16మంది రిటర్నింగ్ అధికారులను నియమించామని, వారు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించి, ఏర్పాట్లను పరిశీలించారని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ తదితర అంశాలపై చర్చించారు. రిటర్నింగ్ అధికారులతో మరోసారి సమావేశం ఏర్పాటుచేసి, కూలంకుశంగా చర్చిస్తామని అబ్జర్వర్లు తెలిపారు. సాధారణ అబ్జర్వర్ ఎ.నర్సింహారెడ్డి ఐఏఎస్ ను ప్రాజెక్టు డైరెక్టర్ మాత్రు నాయక్ నోడల్ ఆఫీసర్‌గా, అలాగే వ్యయ (ఖర్చులు) అబ్జర్వర్ యస్.జయశ్రీ కు డిసిఓ కొదండరామ్ నోడల్ ఆఫీసర్లుగా నియమించామని ఆయన తెలిపారు.

## నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలు పాటించాలి

**- నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలన**

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, జనవరి 28 ప్రభాతవార్త :*

నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం నుండి మున్సిపల్ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైనందున జనగామలోని మున్సిపల్ కార్యాయలం, స్టేషన్‌ఘన్‌పూర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలను బుధవారం అదనపు కలెక్టర్ పర్యటించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనగామ మున్సిపాలిటీలో 30వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నందున అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు ఇబ్బందులు కలుగకుండా ఒక్కొక్క వార్డుకు మూడు కౌంటర్ల చొప్పున 10కౌంటర్లు, అలాగే స్టేషన్ ఘన్‌పూర్‌లో మొత్తం 18వార్డులు ఉండగా, ఒక్కొక్క వార్డుకు మూడు నామినేషన్ కౌంటర్ల చొప్పున 6కౌంటర్లను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈనెల 30వతేది వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు స్వీకరిస్తారని అన్నారు. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనల సూచనల మేరకు అవసరమైన ధృవీకరణ పత్రాలను నామినేషన్‌తో తప్పక సమర్పించాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని, అలాగే నామినేషన్ల స్వీకరణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అలాగే రిటర్నింగ్ అధికారులు అందరు సమన్వయంతో ఒక టీమ్‌వర్క్‌గా విధులు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. అలాగే పలు సూచనలు, సలహాలతోపాటు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అదనపు కలెక్టర్ దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు మహేశ్వర్ రెడ్డి, రాధాకృష్ణ, రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

**- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, జనవరి 28 ప్రభాతవార్త :*

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజలు ఎన్నికలకు సంబంధించిన సమస్య, సందేహాలను నివృతి, అలాగే నిబంధనలు ఉల్లంఘనలపై




ఫిర్యాదులను హెల్ప్‌డెస్క్ కు ఫోన్ చేయవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్‌లో సెల్ 9390830087 నెంబర్‌తో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు పూర్తి వివరాలకై ఖచ్చితమైన సమాచారం కోసం వివరాలకై హెల్ప్‌డెస్క్ ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. అలాగే ఏమైనా సందేహాలు, సమస్యలు ఉన్నట్లయితే హెల్ప్‌డెస్క్ కుఫోన్ చేసి పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. ఎన్నికలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన జరిగితే కూడా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. హెల్ప్‌డెస్క్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.

## ఆరూరి రమేష్‌కు బీఆర్ఎస్ కార్యకర్తల ఘనస్వాగతం

*రఘునాథపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :*

వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్రనేత ఆరూరి రమేష్ బిజెపిపార్టీకి రాజీనామాచేసి బుధవారం వాహనాలతో, కార్యకర్తలతో



బయలుదేరడంతో అడుగడుగున ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ సమీపం నుండి బయలుదేరగా జాతీయ రహదారులు వాహనాలతో సందడి నెలకొంది. రఘునాథపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వారాల రమేష్ నాయకత్వంలో మాజీ ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానం చేశారు. ఈసందర్భంగా మండలపార్టీ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ఆరూరి రమేష్ రాకతో పార్టీకి మరింత బలం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గైని శ్రీనివాస్, ఎండి.రంజాన్ రేస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దెను చేరిన సాలరమ్మ..

**- ఘనంగా సమ్మక్క సారక్క జాతర**

*నర్మెట, జనవరి 28 ప్రభాతవార్త :*

నర్మెట మండలంలోని అమ్మాపురంలో సమ్మక్క సారలమ్మ జాతర సర్పంచ్ బొలగాని రేఖ బాపిరాజు ఆధ్వర్యంలో కోయ పూజారులచే బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈసందర్భంగా సారలమ్మ గద్దెను చేరగా భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. గత 12సంవత్సరాలుగా నిర్వహిస్తున్న జాతరకు నర్మెట, మద్దూరు మండలాలకు చెందిన పలు గ్రామాల నుంచి భక్తులు చేరుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.






## జాతరలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం

*చిల్పూర్, జనవరి 28 ప్రభాతవార్త :*

నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి, కొండాపూర్, లింగంపల్లి, గార్లగడ్డ తండాఫతేపూర్, స్టేషన్‌ఘనపూర్ మండలం జిట్టేగూడెం, తాటికొండ, ఇప్పగూడెంలలోని శ్రీ సమ్మక్క-సారక్క జాతరలకు వచ్చే భక్తుల కోసం మౌలిక వసతుల కల్పనకు 89.50లక్షలతో



చేపట్టిన తాగునీటి సరఫరా సౌకర్యాలను, అలాగే తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్యం, రోడ్ల మరమ్మతులు, హైమాస్ ఫ్లడ్ లైట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను దర్శించుకొని ఎత్తు బంగారం మొక్కును చెల్లించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భక్తుల సౌకర్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో నిర్వహించే సమ్మక్క-సారక్క జాతరలకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. జాతరకు పెద్దఎత్తున భక్తులు తరలివస్తారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జాతర నిర్వహణకు సంబంధించి త్రాగునీటి సరఫరా, విద్యుత్ ఏర్పాట్లు, మరుగుదొడ్లు, రహదారి మరమ్మత్తులు, లైటింగ్, పారిశుధ్య చర్యలు, వైద్యశిబిరాలు, పోలీస్ బందోబస్తు వంటి అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రత్యేకంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చోట్ల విశ్రాంతి కేంద్రాలు, షెడ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బుగులు వెంకటేశ్వర స్వామి చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్‌రావు, మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, శ్రీపతిపల్లి గ్రామ సర్పంచ్ నీల కర్ణాకర్, కొండాపూర్ సర్పంచ్ దేవేందర్ నాయక్, జాతర కమిటీ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, కమిటీ సభ్యులు, భక్తులు స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

**- ఎంపీడీవో కావ్య శ్రీనివాస్**

*నర్మెట, జనవరి 28 ప్రభాతవార్త :*

మహిళలు అన్నిరంగాల్లో రాణించి ఆకాశమే హద్దుగా ఎదగాలని ఎంపీడీవో కావ్య శ్రీనివాస్, తహసిల్దార్ వెంకట రామానుజాచార్యులు, ఎస్ఐ నైనా నగేష్ అన్నారు. సీఎం కప్ రెండవ ఎడిషన్‌లో భాగంగా నర్మెట మండలకేంద్రంలోని మోడల్ స్కూల్లో కబడ్డీ క్రీడలను బుధవారం ప్రారంభించిన వారు మాట్లాడారు. విజేతలే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడలను యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్, ఎంఈఓ మడిపల్లి ఐలయ్య, ఎంపిఓ వెంకట మల్లికార్జున్, ప్రిన్సిపాల్ పుష్పకుమారి, ఉప సర్పంచ్ కొనపాక స్వామి, పీడీలు సంగీత, మాధురి, శ్రీదేవి, మాధవి, ఆయా గ్రామాల కార్యదర్శులు క్రీడాకారులు యువత పాల్గొన్నారు.



# మేడారం భక్తులతో కిటకిటలాడుతున్న నర్సంపేట బస్టాండు

**-భక్తుల కోసం సౌకర్యాలు**

**ఏర్పాటు చేసిన ఆర్టీసి సిబ్బంది**

**-దారులన్ని మేడారం వైపే**

నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త



మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ప్రారంభమైన వేళ నర్సంపేట బస్టాండు ప్రయాణికులతో కిటకిటలాడుతుంది. ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆర్టీసి అధికారులు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బస్టాండులో క్యూలైన్ల కోసం బారిగేట్లు నిర్మించి సేద తీర్చుకోవడం కోసం టెంట్లు వేశారు. 145 ప్రత్యేక బస్సులను సమకూర్చినట్లు డిపో మేనేజర్ లక్ష్మీప్రసన్న తెలిపారు. నర్సంపేట నుంచి మేడారంకు చిన్న వారికి రూ.170, పెద్దవారికి 270 టిక్కెట్ ధర నిర్ణయించినట్లు తెలిపారు. కాగా నర్సంపేట డివిజన్‌లోని ఆరు మండలాలతో పాటు వరంగల్ వైపు నుంచి మహబూబాబాద్ రూట్ నుంచి నర్సంపేట వైపుగా మేడారం వెళ్ళాల్సిన బస్సులు అధిక సంఖ్యలో పోతుంటాయి. ఈ ప్రాంతం నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం పోతుంటారు. బస్సులే కాకుండా టూవిలర్లు, టాటా ఏసీలు, ట్రాక్టర్లు ఇతర వాహనాలలో భక్తులు వెళుతుంటారు. జాతర ప్రారంభానికి వారం రోజుల ముందు నుంచే భక్తుల రద్దీ కనిపిస్తుంటుంది. ఎప్పటిలాగే ఈ యేడు కూడా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.








## అవార్డు అందుకున్న ఏఎస్ఓకు సన్మానం

చెన్నారావుపేట, జనవరి 28, ప్రభాతవార్త



తహసిల్దార్ కార్యాలయంలో ఏఎస్ఓగా పని చేస్తున్న రవళికి ఎన్‌హెచ్ ఆర్‌సి సభ్యులు సన్మానించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ సేవలు అందించినందుకు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ మేరకు చెన్నారావుపేట మండల జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో ఏఎస్ఓ ని అభినందించి ఘనంగా సన్మానించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, మండల అధ్యక్షులు మంద నరేష్, మండల ఉపాధ్యక్షురాలు అలువాల కళ్యాణి, ప్రధాన కార్యదర్శి నూనె తిలక్, గాదె తిరుపతి, ఆర్ఐ ఉద్యోగులు, ఆర్ఐ రషీద్, మమత, సిబ్బంది శివ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

చెన్నారావుపేట, జనవరి 28, ప్రభాతవార్త



మండలంలో ని పాపయ్యపేట గ్రామంలో మృతుడి కుటుంబానికి దాతలు బియ్యం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మేడి తిరుపతి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో 50కిలోల బియ్యం సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడుమొర్రికట్టయ్య, ఉపసర్పంచ్ లింగాల సారంగం,మొగిలి కేశవ రెడ్డి,వార్డ్ మెంబెర్స్ మరపల వీరాస్వామి,మరాఠి కట్టయ్య,గుర్రం రవి ,దేవ్ సింగ్, బర్ల యాక య్య, కుమారస్వామి,మల్లయ్య,మండల వీరాస్వామి, రాము, రాజు, కొమ్మాలు, నారాయణ,సతీష్ బాబు,శ్రీధర్ ,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**స్నేహితుల ఆధ్వర్యంలో....:** కాగా మిత్రుని కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. తమతో పాటు పదో తరగతి చదివిన మిత్రుడు ఇలా అకాల మరణం చెందడం పట్ల వారు ద్రిగ్భాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు తమవంతు సహాయంగా 20వేల రూపాయలు అందించి మనోధైర్యం కల్పించారు. పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకొని విచారం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కుటుంబానికి సహకరిస్తామన్నారు.

## ఇంటింటికి బాకీ కార్డులు పంపిణి చేసిన బిఆర్ఎస్ నాయకులు

నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని 30వ వార్డులో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కౌన్సిలర్ బండి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ బాకీ ఉన్న పథకాలను వివరిస్తూ బాకీ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ మోటూరి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎన్నికల్లో అమలుగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పి ఓడించాలని కోరారు.నర్సంపేట పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డుకు సంబంధించిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్తంగా యువతలో ఐక్యతను పెంపొందించడమే ఎన్‌సీసి లక్ష్యం

నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా యువతలో ఐక్యతను పెంపొందించడం మరియు వారికి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సాహస స్ఫూర్తిని నేర్పించడం, నిస్వార్థ సేవను పెంపొందించడం, దేశానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉండేలా ప్రేరేపించడమే ఎన్సీసీ ప్రధాన ఉద్దేశ్యాలని 10(టీ) వరంగల్, బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామ్ మధురై పేర్కొన్నారు. ఏ సర్టిఫికెట్ కొరకు విజ్ డమ్ హైస్కూల్ లో పరీక్షలు నిర్వహించగా డివిజన్లోని వివిధ పాఠశాలకు చెందిన 220 మంది క్యాడేట్లు హాజరయ్యారు. వీరందరికీ 10 (టీ) బెటాలియన్, వరంగల్ వారి ఆధ్వర్యంలో డ్రిల్ మరియు రాత పరీక్షలు నిర్వహించినట్లు ఎన్సిసి సిఈఓ తెలిపారు. తదనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విజ్ డమ్ హైస్కూల్ కు చెందిన ఎన్సిసి థర్డ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్‌కు సెకండ్ ఆఫీసర్‌గా పదోన్నతి కల్పిస్తూ ఎన్సిసి సీఈవో బ్యాడ్జిని అందజేశారు. క్రమశిక్షణ, అంకిత భావంతో ఉన్నత స్థానానికి చేరిన ప్రశాంత్ కుమార్‌ను పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ చీఫ్ అడ్వైజర్ నాజీయా ఇక్బాల్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తాన, ప్రీ స్కూల్ ఇన్చార్జి హారిక, పీఈటి లు రియాజ్, రాజేష్, మధు, పృద్వి, భద్రయ్య, ఇలియాస్, వీరభద్రయ్య, రాము, రాజేంద్రప్రసాద్, శివరాజ్, రఘుపతి రెడ్డి, రమ్య, ఫర్జాన, రవీందర్, స్వామి, యాస్మిన్, వెంకటేశ్వర్లు, సతీష్ కుమార్, నవీన్, భాస్కరాచారి, రాజు, సుమన్ లతో పాటు హవాల్దార్ సందీప్ పవార్, హవాల్దార్ గణేష్, హవాల్దార్ శర్మ నారాయణ దూబే, వివిధ ప్రాంతాలకు చెందిన ఎన్సిసి ఏఎన్ఓ లు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు దుగ్గొండి హైస్కూల్ విద్యార్థిని ఎంపిక

దుగ్గొండి, జనవరి 28, ప్రభాతవార్త



మండలంలోని దుగ్గొండి హైస్కూల్ విద్యార్థిని యాదగిరి సహస్ర జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇంచార్జి ప్రధానో పాధ్యాయుడు ఎస్‌కెఅహ్మద్, పీడీ ఐలయ్య అన్నారు. అనంతరం విద్యార్థిని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్‌లో 1 నుంచి 3 వరకు కామారెడ్డి జిల్లా జూకల్ గ్రామంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 30 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించారు.69వ ఎస్‌జీఎఫ్ అండర్ 14 సంవత్సరాల పోటీల్లో తెలంగాణ జట్టుకు ఎంపికైందన్నారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 3 వరకు డిల్లీలో జరిగే జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. అనంతరం ఉపాధ్యాయ బృందం రజిని, మహేష్, కరుణ, విజయలక్ష్మి, సంధ్యారాణి, సుశీల, కిరణ్‌కుమార్, శ్రీనివాస్, మధు, ఉమ్మడి వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శానబోయిన రాజ్‌కుమార్ కక్కెర్ల ప్రమోద్, శ్రీధర్, శంకర్, చంద్‌పాషాలు అభినందించారు.

## నయబ్ తాసిల్దారును వెంటనే నియమించాలి

నల్లబెల్లి, జనవరి 28, ప్రభాతవార్త



గతంలో నల్లబెల్లి తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన నయబ్ తాసిల్దార్ రాజేష్ ఖన్నా నా ఆరోగ్యంతో మృతి చెందడంతో ఆ స్థానం కార్యాలయంలో ఖాళీగా ఉండడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ నయబ్ తాసిల్దార్ ను వెంటనే నియమించాలని కోరుతూ వివిధ సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ ముప్పుకృష్ణకు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నయబ్ తాసిల్దార్ పోస్ట్ ఖాళీగా ఉండడంతో వివిధ పనుల నిమిత్తం తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే మండల ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వెంటనే ఈ సమస్యపై స్పందించి ఖాళీగా ఉన్న నయబు తాసిల్దార్ పోస్టులో వెంటనే నియమించి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు వారు పేర్కొన్నారు. తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టి సాంబయ్య. ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు పరికి రత్నం. నాగెల్లి సురేష్. ఇనుగుల రవి. తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ చేరిక

నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో 25వ వార్డు నుండి పలువురు పెండెం లక్ష్మిరామానంద్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో నల్గొండ సంతోష్, నల్గొండ వంశీ, చీకటి శివమణి, ముద్రబోయిన రాజు, పుట్ట జగదీష్, పుట్ట రామస్వామి, జాటోతు వీరన్న, మురారి వినయ్, స్వామి శెట్టి రాజశేఖర్, చీకటి విజయ్, శ్రీనివాస్ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, కాట రఘు, మెరుగు కిరణ్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భూపాలపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తాం

**కాంగ్రెస్ బెదిరింపు, బ్లాక్మెయిల్ రాజకీయాలకు భయపడం**

**ఎన్నికలంటే భయంతో పనిచేస్తున్నారు తప్ప ప్రజల మీద ప్రేమతో కాదు**

**కేసీఆర్ నాయకత్వంలోనే భూపాలపల్లి సమగ్రాభివృద్ధి జరిగింది**

**సింగరేణి కార్మికులకు అదనంగా 1000 క్వార్టర్స్ నిర్మించి ఇచ్చినం**

**బైపాస్ రోడ్డు మంజూరు చేసినం**

**డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్**




భూపాలపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రానున్న మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పై విమర్శలు చేశారు.అనంతరం మీటింగ్ హాల్లో ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్ని మీ అందరి అభిప్రాయం మేరకు పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు..వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో భూపాలపల్లి మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుని భూపాలపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తామని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ 26 నెలల కాంగ్రెస్ పాలనలో భూపాలపల్లి అభివృద్ధి పూర్తిగా శూన్యమైందన్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్నాయని రోజుకో మంత్రి వచ్చి మున్సిపాలిటీ వందకు పైగా శిలాఫలకాలు వేస్తూ, శిలాఫలకాలు వేసిన కాలనీల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించకపోతే నిధులు కట్ చేస్తామని ప్రజలను బెదిరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు ఆశావాహులు అధిక సంఖ్యలో ముందుకు వస్తుండడంతో ఓర్వలేని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ అభ్యర్థులను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బెదిరింపు,బ్లాక్మెయిల్ రాజకీయాలే కాంగ్రెస్ లక్ష్యమని విమర్శించారు.అంబేద్కర్ సెంటర్ నుంచి కేటీకే-2 ఇంక్లైన్ వరకు వేసే రోడ్డుకు నిధులు తీసుకొచ్చింది తానేనని, అప్పట్లో కాంట్రాక్టర్ను బెదిరించి పనులు ఆపివేసిన కాంగ్రెస్ నాయకులు ఎన్నికలు ఉన్నాయనే కారణంతో ఇప్పుడు పనులు ప్రారంభిస్తున్నారని అన్నారు. భూపాలపల్లిలో మెడికల్ కాలేజ్తో పాటు జూనియర్, డిగ్రీ కళాశాలను తీసుకువచ్చి పట్టణాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దింది గుర్తు చేశారు. తాను ఓడిన తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భూపాలపల్లి అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, ఎన్నికలు ఉన్నాయనే కారణంతో ఇప్పుడు పనులు మొదలుపెడుతున్నారని అన్నారు. ప్రారంభిస్తున్న పనులకు సంబంధించిన నిధుల వివరాలను ప్రజలకు చూపించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూబిఆర్ఎస్ హయాంలోనే భూపాలపల్లి అత్యంత వేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 50 శాతం మందికే రైతుబంధు ఇచ్చి మిగిలిన రైతులను మోసం చేసిందని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ ఆశావాహులను బెదిరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇలాంటి రాజకీయాలకు భూపాలపల్లి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బెదిరింపులకు భయపడకుండా గులాబీ జెండాను భూపాలపల్లిలో ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో భూపాలపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ మున్సిపల్ మాజీ చైర్మన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, నాయకులు మాడ హరీష్ రెడ్డి, డాక్టర్ బాలరాజు, ముంజంపల్లి మురళీధర్, పిల్లలమర్రి నారాయణ, రవికుమార్, నూనె రాజు పాల్గొన్నారు

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## భవిత పిల్లల కు ఎల్ఈడి టీవీ బహుకరణ

చిట్యాల, జనవరి 28 ప్రభాతవార్త ;



చిట్యాల మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న19 99 2000 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఎల్ఈడి టీవీ ని బహుకరించారు. ఎంఈఓ కోడెపాక రఘుపతి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు ఎస్సై కొంక అశోక్ , జెట్టి కుమార్, పోతుగంటి శ్రీధర్, చిలుముల రాజేందర్ లు బుధవారం స్థానిక భవిత( ప్రత్యేక అవసరాల గల పిల్లల వనరుల కేంద్రం ) పాఠశాల పిల్లల మానసిక ఆనందం కోసం వారి సౌకర్యార్థం ఎల్ఈడి (టీవీ ) ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ కొడెపాక రఘుపతి మాట్లాడుతూ 19992000 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు చదువుకున్న ఊరి కోసం పాఠశాలకు సేవా చేయాలనే దృక్పథంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం హర్షదాయకమన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మానసిక ఆనందం కోసం ఎల్ఈడి టీవీ ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఎల్ఈడి టీవీ అందించిన పూర్వ విద్యార్థులకు ఎంఈఓ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి శ్రీనివాస్, పోతుగంటి శ్రీధర్, ఐఎఫ్ ఆర్ పి సంద మహేందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాజీపేట రవీందర్, ఉపాధ్యాయులు బండారి సదయ్య, వెల్దండి శ్రీనివాస్, భాస్కర్, వందన కేర్ టేకర్ కళావతి ఫిజియోథెరపిస్ట్ రమాదేవి ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



రేగొండ జనవరి 28 ప్రభాతవార్త :

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను రేగొండ గ్రామ సర్పంచ్ వారణాసి మోనిక అజయ్ లు పరామర్శించారు. మండల కేంద్రంలోని తడక స్వామి, మాడగాని సారయ్య లు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. బుధవారం సర్పంచ్ మోనిక అజయ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఒక్కో కుటుంబానికి 2వేల రూపాయలన ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోనిక అజయ్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి ఆపద వచ్చిన ప్రజల వెంట నిలబడడం నా బాధ్యత అని అన్నారు. ఇలాంటి దురదృష్టకర ఘటన జరగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. వారి వెంట గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, జనవరి 28, ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేయనున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ కోరారు. భూపాలపల్లి పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను ఏప్రిల్ 1 నుండి అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నందున, ఇందుకు వ్యతిరేకంగా పోరాట ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఈ కార్మిక వ్యతిరేక విధానాల వలన దేశంలోని సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఇతర రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సాధించుకున్న హక్కులను హరించి వేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కొత్త సంస్కరణలకు దారితీసిందని, ఈ విధానాలు కార్మిక కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఎందుకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న అఖిల భారత సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగిందని, ఈ సమ్మెను దేశంలోని కార్మిక వర్గం విజయవంతం చేయాలని చంద్రగిరి శంకర్ కోరారు.

## తొలి రోజు నాలుగు నామినేషన్లు

భూపాలపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మూడు వార్డులకు నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డులు ఉండగా బుధవారం ఏడో వార్డులో బిజెపి నుండి ఒకరు, 9వ వార్డు నుండి టిఆర్ఎస్ చెందిన ఇద్దరు, 28వ వార్డులో సిపిఐ నుండి ఒకరు తమ నామినేషన్ను వేయడం జరిగింది.

## లాంప్ రూమ్ లో అగ్ని ప్రమాదం

**దగ్ధమైన 1500 లాంపులు**

**కోటి నష్టం జరిగినట్లు అంచనా**

భూపాలపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని కేటీకే ఐదవగనిలో బుధవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో ల్యాంప్ రూమ్ పూర్తిస్థాయిలో దగ్ధమైంది. ఈ సంఘటనలో లాంప్ రూమ్ లోని సుమారు 1500 ల్యాంపులు ఖాళీ బూడిద అయ్యాయి. భూపాలపల్లి పట్టణంలోని కేటీకే ఐదవ గని ఆవరణలో గల లాంప్ రూములు నిలువచేసే గదిలో జరిగిన షార్ట్ సర్క్యూట్ వలన మంటలు వేసి అందులో గల లాంపులన్నీ ధ్వంసం అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న సింగరేణి అధికారులు అగ్ని ప్రమాద కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వచ్చి మంటలను అదుపు చేశారు. సంఘటన స్థలమును భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, గ్రూప్ ఆఫ్ ఏజెంట్ తిరుపతి, గని అధికారులు సందర్శించారు. ఇదిలా ఉండగా లాంప్ రూమ్ ధ్వంసం పట్ల విచారణ చేస్తున్నట్లు సమాచారం.



## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఉచిత మాస్కుల పంపిణీ

భూపాలపల్లి రూరల్, జనవరి 28, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మేడారం వెళ్లే భక్తులకు, ఆర్టీసీ కార్మికులకు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అక్కినపల్లి లక్ష్మి శ్రీనివాస్ సహకారంతో ఐదువేల మాస్కులు ఉచితంగా పంపిణీ చేశారు.. పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు దొడ్డ రాజు, యంసాని వెంకన్న, పడకంటి పురుషోత్తం, గర్రెపల్లి అనిల్, నరేంద్రుల దామోదర్,రేగురి సురేష్, పల్లెల రవికుమార్, చిరంజీవి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

# 17వవార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గా నరేష్ నామినేషన్ దాఖలు

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్లలో భాగంగా తొలి రోజున బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక 17వ వార్డు బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గుగులోత్ నరేష్ తన నామినేషన్ ను 17వ వార్డ్ మాజీ వార్డ్ కౌన్సిలర్ యాళ్ల పుష్పలత రెడ్డి ఆధ్వర్యములో దాఖలు చేశారు. దాదాపు 2000 మంది పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ



సందర్భంగా గుగులోత్ నరేష్ మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారి నాయకత్వంలో పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులే తన గెలుపుకు బాటలు వెస్తాయని, ప్రజల ఆశీర్వాదంతో తప్పకుండా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్ గారు, శంకర్ నాయక్ గారు, మాజీ ఎంపీ మాలోత్ కవిత,యాళ్ల మురళీధర్ రెడ్డి, శితిదిళీ మాజీ ఛైర్మన్ నాయని రంజిత్, మార్కెట్ వైస్ ఛైర్మన్ సుదగాని మురళి, పార్టీ సీనియర్ నాయకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, లునావత్ అశోక్, దారా యాదగిరి రావు, కొంద్రు ఏల్లయ్య, ముఖ్య నాయకులు, పార్టీ సీనియర్ కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## జగ్గుతండా పంచాయతీలో పెన్షన్ల పంపిణి

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 28.**



జగ్గుతండా పంచాయతీగా ఏర్పడిన తర్వాత పంచాయతీలో ప్రభుత్వం అందించే పెన్షన్లు ఇవ్వలేదు. పంచాయతీలో ఉన్న వృద్ధులు వికలాంగులు,వితంతువులు ఒంటరి మహిళలు బయ్యారంలో పోస్ట్ ఆఫీస్ లో పెన్షన్లు తీసుకోవడంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని గమనించిన సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ పంచాయతీలో ఒక రోజు పెన్షన్ ఇస్తామని ఎలక్షన్ లో మాటిచ్చి బుధవారం నిలబెట్టుకున్నారు.దీనికోసం పంచాయితీలో ఇంటర్నెట్ వైఫై కలెక్షన్ ఏర్పాటు చేసి పెన్షన్ పంపిణి చేశారు. ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి, వార్డు సభ్యులు ఈసం పావని,బానోత్ స్వాతి, పంచాయతీ సెక్రెటరీ ఉషా,పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సుద్దరేవు గ్రామంలో రైతు భీమా క్లైయిమ్ పరిశీలన

**మండల వ్యవసాయ అధికారి కే.రాజు**

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 28**



సుద్దరేవు గ్రామానికి చెందిన రైతు మోకాళ్ల జంపయ్య అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో రైతుభీమా పథకం కింద క్లైయిమ్ ప్రక్రియ ఎంక్వయిరీ కోసం బుధవారం బాధిత కుటుంబాన్ని మండల వ్యవసాయ అధికారి కే.రాజు స్వయంగా వెళ్లి క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా మరణించిన రైతు కుటుంబ సభ్యులతో మాట్లాడి, అవసరమైన పత్రాల సేకరణ, ముఖ్యంగా మరణ ధృవపత్రం జారీ ఆలస్యానికి సంబంధించిన విషయాలను తెలుసుకున్నారు. రైతుభీమా క్లైయిమ్ వేగంగా పూర్తి చేయడానికి కావలసిన సహకారాన్ని అందిస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.రైతుభీమా పథకానికి అర్హత కలిగిన పట్టాదారు రైతు మరణించిన వెంటనే ఆ సమాచారం సదరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు తెలియజేస్తే, క్లైయిమ్ ఫైలు తక్షణమే ప్రాసెస్ చేయడానికి వీలవుతుందని తెలిపారు.రైతుభీమా పథకం కింద మరణించిన రైతు కుటుంబానికి ప్రభుత్వం ..5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందని ఇది బాధిత కుటుంబానికి ఎంతో మద్దతు అవుతుందని తెలియజేశారు.

## సమగ్ర కుల గణన సర్వే డేటా ఎంట్రీ డబ్బులు చెల్లించాలని ఎంపీడీఓ కి వినతి

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 28.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల, ఆర్థిక,రాజకీయ సర్వే సంబంధించిన వివరాలు మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సేకరించారు.ఆ సర్వే సంబందించిన డేటా ఎంట్రీ ఆన్ లైన్ చేసిన వాటికి సంబంధించిన డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బయ్యారం ఎంపీడీవో దీపిక కు డేటా ఎంట్రీ ఆపరేటర్లు వినతి పత్రం ఇచ్చారు.సమగ్ర కుల గణన సర్వే అప్లికేషన్స్ డేటా ఎంట్రీ చేసిన 15 మందికి సంబంధించిన రుసుము రెండు సంవత్సరాలు కావస్తున్న డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని,ఈ విషయంపై గతంలో మండల అభివృద్ధి అధికారిని,కలెక్టర్ ని కలిసి మా సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లిన కానీ ఆ సమస్యకు పరిష్కారం చూపలేదు.డబ్బుల చెల్లింపులు విషయంలో కాలయాపన చేయకుండా డేటా ఎంట్రీ చేసిన వారికీ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు,ఇమ్మడి మానస,నేతకాని రవికుమార్,కావేటి కార్తీక్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## నామాలపాడు ఏకలవ్య మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రిన్సిపల్ అశోక్ కుమార్**

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 28**



బయ్యారం మండలం నామాలపాడు ఏకవల్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్కూల్ ప్రిన్సిపల్ అశోక్ కుమార్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీబీఎస్ స్సి అనుబంధంగా ఉన్న స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు షెడ్యుల్డ్ తెగల (ఎస్టీ) వర్గానికి చెందిన ఐదవ తరగతి చదువుతున్న అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు 31మార్చి2013 నుండి 31 మార్చి 2016 మద్య జన్మించి ఉండాలన్నారు. దివ్యాంగులైన పిల్లలకు రెండు సంవత్సరాల వయో సడలింపు ఉంటుందని వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో 2లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో 1.50లక్షలకు మించకూడదన్నారు.20 ఫిబ్రవరి 2026 తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆరవ తరగతిలో 60సీట్లకు గాను 30సీట్లు బాలురకు, 30సీట్లు బాలికలకు కేటాయించబడుతాయన్నారు.కేంద్ర ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రారంభమైన మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు

**మాహబూబాబాద్ టౌన్,జనవరి 28,ప్రభాత వార్త :**

మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యం లో మొదటి రోజు బుధవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ లో పది నామినేషన్లు దాఖలైయాయి. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు వార్డు కన్సిలర్ లకు, బి ఆర్ ఎస్ నుండి ఏడుగురు నామినేషన్లు దాఖలుచేశారు. మొతంగా మొదటి రోజు 10నామినేషన్లు దాఖలైయాయి.

## ఐఎంఏ వరంగల్‌శాఖ కార్యక్రమాలు అభినందనీయం

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 28 ప్రభాతవార్త :**

రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే దక్షిణ భారతదేశ కుంభమేళగా భావించే మేడారం జాతర నేపథ్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ దిశగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వరంగల్ శాఖ చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయమని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్య సంచాలకులు ఆచార్య బి.సురేష్‌లాల్, విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి అన్నారు. మేడారం జాతరకు హాజరయ్యే భక్తుల్లో అంటువ్యాధులు, దగ్గు, దమ్ము వంటి శ్వాసకోశ వ్యాధుల నివారణ లక్ష్యంగా ఐఎంఏ వరంగల్ శాఖ 10వేల మాస్కులను విశ్వవిద్యాలయానికి అందించడం, విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం వాలంటీర్ ల ద్వార భక్తులకు అందించటం ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రజలు, స్వచ్ఛంద, సేవా సంస్థలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు డా పి. మన్మోహన్ రాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్. శిరీష్ కుమార్ , ఫైనాన్స్ సెక్రటరీ డాక్టర్ వి.నరేష్‌కుమార్‌ను యూనివర్సిటీ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.దీపా జ్యోతి, జాతీయ సేవాపథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ టి. రాధికా, ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజు వల్లాల తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట సర్పంచ్ కు సన్మానం

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 28.**



ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్తపేట గ్రామ సర్పంచ్ గా విజయం అందుకొని పదవి బాధ్యతలు చేపట్టిన భూక్యా ప్రవీణ్ నాయక్ కు బయ్యారం మండలానికి చెందిన పోతుగంటి శ్రీనివాస్ బుధవారం సన్మానించారు.శ్రీనివాస్ బెంగళూరులో రసాయన శాస్త్రం లెక్చరర్ గా పనిచేస్తున్నారు.బయ్యారం వచ్చిన సందర్భంగా మార్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి పాటుపడేలా నిరంతరం కృషి చేయాలనీ వారు కోరారు.వారి వెంట ఇంద్రారెడ్డి ఉన్నారు.

## గంధంపల్లి మినీ మేడారంలో వనదేవతలను దర్శించుకున్న సర్పంచ్.భూక్యా ప్రవీణ్ నాయక్

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 28.**



బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయతీలో గంధంపల్లిలో సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతరలో వనదేవతలను సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ స్థానిక ఎస్ఐ తిరుపతితో కలిసి దర్శించుకుని పూజారి ఆశీస్సులు తీసుకున్నారు. జాతర ప్రాంతం అంగరంగ వైభవంగా ముస్తాబైందని గ్రామ సర్పంచ్ ప్రవీణ్ నాయక్,దేవాలయ పూజారి ఇమ్మడి సురేష్ తెలిపారు.ఈ నాలుగు రోజుల జాతరకు సుమారు 2 వేల మంది భక్తులు హాజరవుతారని,వారికి అన్ని సౌకర్యాలు కల్పించామని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా హెల్పింగ్ టీమ్

నరసింహులపేట, జనవరి 28,ప్రభాతవార్త

ఆపదలో ఉన్న కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ టీం అండగా ఉంటుందని



టీం సభ్యులు పేర్కొన్నారు బుధవారం మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన దేశపాక పెద్ద వెంకటమ్మ ఏర్పుల వెంకన్న ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అవసరమైన నిత్యవసర వస్తువులను అందజేసి అనంతరం కమిటీ సభ్యులు కుదుర్ల నాగరాజు బట్టిపల్లి నాగార్జున తోకల నవీన్ రెడ్డి ఎడ్ల ఎలేందర్ రెడ్డి గంగగారి రవీందర్ మాట్లాడుతూ రామన్నగూడెం గ్రామంలో ప్రజలకు ఎలాంటి కష్టాలు ఏర్పడిన వారి కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటామని వారు పేర్కొన్నారు.

## మహనీయుల ఆదర్శాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### ఎస్సై సురేష్

నరసింహులపేట, జనవరి 28, ప్రభాతవార్త

మహనీయుల ఆదర్శాలను యువత ఆదర్శం తీసుకొని ముందుకు



వెళ్లాలని నరసింహులపేట ఎస్సై మాలోత్ సురేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కెవిపిఎస్ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక ఉద్యమ ప్రస్థానంలో కెవిపిఎస్ తన ప్రత్యేకతను చాటుకుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెదమాముల యాకయ్య కార్యదర్శి వెంకటేశ్వర్లు ప్రజా సంఘాల జిల్లా నాయకులు గుణగంటి మోహన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్ కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ సురేష్ తిరుమలేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ బాలు నాయక్

నరసింహులపేట, జనవరి 28, ప్రభాతవార్త

ప్రజలు పాలకవర్గం సహకారంతో వంతడ పల గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ మాలోత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం వంతడ పల స్టేజి వద్ద స్వచ్ఛభారత్ ద్వారా వీధి వీధి తిరిగి ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రతతో పాటించడంతోపాటు గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాకూబ్ వార్డు మెంబర్లు ఉప్పలయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి

తల్లాడ, జనవరి 28, ప్రభాతవార్త

క్రీడలు మానసిక, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని ఎంపిడిఓ శ్రీధర్‌రాజు, తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక



డాన్‌బాస్కో పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే క్రీడాకారులో మెళకువలు నేర్చుకోవాలని అన్నారు. నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించి, క్రీడల్లో రాణించాలని కోరారు. సీఎం కప్ వలన ఎన్నో ప్రయోజనాలున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, ఎస్సై వెంకటేష్, సర్పంచ్ మర్సకట్ల ఇందిర, డాన్‌బాస్కో ప్రిన్సిపాల్ ప్రవీణ్‌రెడ్డి,సత్తెనపల్లి శివకృష్ణ, పలువురు ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## తెలగారంలో ఉచిత పశు వైద్య శిబిరం

తల్లాడ, జనవరి 28, ప్రభాతవార్త

మండల పరిధిలోని తెలగారం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ భుక్యా కాళోజి ప్రారంభించారు. అనంతరం మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎండి. అనస్ పశువులకు వైద్య చికిత్సలు అందించి, మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని రైతులు తమ పశువులకు వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ఏడుకొండలు, గోపాలమిత్రలు ఎన్.బాబూరావు, ఆర్. లక్ష్మణ్‌రావు, ఐ. సురేష్, పి. వెంకటేశ్వర్లు, డి.వెంకటేశ్వర్లు, శివకృష్ణ పాల్గొన్నారు.

## తాళ్లగూడెంలో గోపాలమిత్ర పశువైద్య శిబిరం విజయవంతం

### గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స

### రైతులకు మందులు పంపిణీ

కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన గో పాలమిత్ర పశువైద్య శిబిరం విజయవం తం అయింది.కామేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు సారథ్యంలో సిబ్బంది ఈ సందర్భంగా చూడు కట్టని, ఎదకు రాని, గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స నిర్వహించారు.వాటికి అవసరమైన మందులను రైతులకు పం పిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ శిరీష,గోపాల మిత్ర సూపర్వైజర్ వెంకటేష్,గోపాలమిత్రలు ధర్మ, జానీ రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా: సర్పంచ్ చైతన్య నాగరాజు

నెల్లికుదురు,జనవరి 28,ప్రభాతవార్త

ప్రజలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులతో పార్టీలకు అతీతంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సహకారంతో మండలంలోని



మునిగాలవీడు గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామనిగ్రామంలో కరెంటు తీగల కింద అల్లుకొని ఉన్న చెట్లను తొలగిస్తున్న గ్రామ సర్పంచ్ బొల్లి కొండ చైతన్య నాగరాజు అన్నారు. బుధవారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ తీగల కింద అల్లుకొని ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమాన్ని గ్రామ ఉపసర్పంచ్ కొమ్మనబోయిన మల్లయ్య, వార్డ్ మెంబర్ ఇసంపెల్లి రమేష్, గిరగాని ప్రవీణ్ తో కలిసి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజు యాదవ్, శ్రీరంగం శీను,వాసు, కరెంటు లైన్ మెన్ సురేష్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఉపేందర్,యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మన్‌సాన్‌పల్లిలో జాతరకు కొమ్మూరికి ఆహ్వానం

బచ్చన్నపేట, జనవరి 28 ప్రభాతవార్త :

మండలంలోని మన్‌సాన్‌పల్లిలో జరిగే సమ్మక్క సారక్క జాతరకు



రావాల్సిందిగా జనగామ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, యువ నాయకులు ప్రశాంత్‌రెడ్డిని కలిసి ఆహ్వానపత్రిక అందచేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్, మన్‌సాన్‌పల్లి మాజీ సర్పంచ్ పొన్నం యాదగిరి, చొక్కం నర్సింహులు, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, గీస మల్లయ్య, సూరంపల్లి మల్లయ్య, యూత్ నాయకులు పొన్నం కరుణాకర్, పాక నవీన్ మండల నాయకులు దతరపు నరేష్, ప్రకాష్ రవి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మున్సిపాలిటీ ఎన్నికల ఇన్‌చార్జిగా బీజేవైఎం రాష్ట్రనాయకులు రాముయాదవ్

జనగామ టౌన్, జనవరి 28 ప్రభాతవార్త :

జనగామ జిల్లా మున్సిపాలిటీ ఎన్నికల ఇన్‌చార్జిగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు కన్నెబోయిన రాము యాదవ్‌ను బీజెవైఎం తెలంగాణ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో నియమించారు. తనపై నమ్మకంతో జనగామ మున్సిపాలిటీ ఎన్నికల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన బీజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్‌కు ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం రాముయాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను 66 మోసాలుగా మార్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మానసికంగా మోసం చేస్తోందన్నారు.

# వట్టెవాగు జాతరలో భక్తుల సందడి

## దేవతల రాకతో దద్దరిల్లిన గద్దెల ప్రాంగణం

## రెవెన్యూ, పోలీసు అధికారుల పర్యవేక్షణ

*గూడూరు, జనవరి 28, ప్రభాతవార్త*

మండలంలోని వట్టెవాగు జాతర ప్రాంగణం బుధవారం భక్తులతో కిటకిటలాడిపోయింది. దేవతలు గద్దెలకు చేరకముందే ఉదయం నుండే భక్తుల తాకిడి పెరగగా గద్దెల దర్శనానికి క్యూకట్టారు. మేడారం మహాజాతరకు అనుగుణంగా నాలుగు రోజుల పాటు వట్టెవాగు జాతర వద్ద కూడా మహాజాతర కొనసాగుతుంది. ఈక్రమంలో తొలిరోజు జాతర బుధవారం ప్రారంభం కాగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దెత్తున తరలివచ్చారు. మహబూబాబాద్-గూడూరు జాతీయ రహదారిపై ఉన్న ఈ జాతరకు తరలివచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేసినప్పటికీ చాలా వరకు ద్విచక్రవాహనాలు, ఇతర వాహనాలు రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేయడంతో వాటిని తీయించడానికి పోలీసులు నానా తంటాలు పడ్డారు. సాయింత్రం వరకు గద్దెల వద్ద భక్తుల రద్దీ కొనసాగగా పెద్దెత్తున కోళ్లు, మేకలు, బంగారం సమర్పించుకున్నారు. తలనీలాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కాగా రాత్రి సమయంలో దేవతలు గద్దెలకు చేరుకోగా డోలు వాయిద్యాలు, శివసత్తులు, వడ్డెలు, పూజారుల పూనకాలతో గద్దెల ప్రాంగణం దద్దరిల్లిపోయింది.

**గద్దెలకు చేరిన దేవతలు:**

వట్టెవాగు మహాజాతరలో భాగంగా తొలిరోజు బుధవారం వివిధ ప్రాంతాల నుంది దేవతలను సాంప్రదాయ రీతిలో గద్దెలకు తరలించారు. మట్టెవాడ నుండి సారాలమ్మ తల్లి మంగళవారం రాత్రే బయలుదేరగా బుధవారం రాత్రి గద్దెకు చేరుకుంది. అదేవిధంగా జగన్నాయకులగూడెం నుండి పగిడిద్దరాజు, కొమురంభీంనగర్ నుండి గోవిందరాజులు, కొత్తగూడ మండలం గోపాలపురం నుండి నాగులమ్మ, బయ్యారం మండలం గౌరిమిళ్ల నుండి జంపన్న దేవతలను కర్రలు, పడిగెల రూపంలో గద్దెలకు తరలించారు. భారీ ఊరేగింపు మధ్య ప్రత్యేక వేషధారణలో ఉన్న పూజారులు, వడ్డెలు వనదేవతలను గద్దెలకు తరలించే దృశ్యం భక్తులను పులకింతకు గురిచేసింది. కొంతమంది భక్తి పారవశ్యంతో పూనకాలతో ఊగిపోయారు. డోలు వాయిద్యాలు, నృత్యాల మధ్య దేవతలను గుడి ప్రాంగణం చుట్టు ప్రదిక్షణలు చేయించిన పూజారులు, వడ్డెలు గద్దెలపై ప్రతిష్టించారు. బుధవారం రాత్రి 9 గంటల వరకు ఈ తంతు కొనసాగింది. తొలిరోజు జాతర కార్యక్రమంలో తహసిల్దార్ నాగభవాని, డిటి కోమల, సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు పాల్గొని జాతర నిర్వహణ తీరును పర్యవేక్షించారు. దేవతలను గద్దెలకు తరలించే తంతులో స్వయంగా పాల్గొన్నారు. జాతరకు తరలివచ్చిన భక్తజనంతో వట్టెవాగు అటవీప్రాంతమంతా నిండిపోయింది.











**నేడు గద్దెకు రానున్న సమ్మక్క:**

నాలుగు రోజుల జాతరలో భాగంగా ఈనెల 29న సమ్మక్కతల్లిని గద్దెపైకి తరలించనున్నారు. జాతరకు తూర్పు దిక్కున ఉన్న సూర్యుని గుట్ట నుండి పూజారలు గురువారం సాయంత్రం ఆదివాసీ సాంప్రదాయ రీతిలో సమ్మక్కను గద్దెకు తరలించనున్నారు. జాతర ప్రాంగణం నుండి గుట్టకు తరలివెళ్లే పూజారులు రహస్యపూజలు నిర్వహించి కుంకుమ భరిణ రూపంలో అమ్మవారిని భారీ ఊరేగింపు మధ్య జాతర ప్రాంగణానికి తరలించనున్నారు.

## జాతరపై అటవీశాఖ నిఘా

### అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ

*గూడూరు, జనవరి 28, ప్రభాతవార్త*

పూర్తి అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న వట్టెవాగు సమ్మక్క, సారాలమ్మ జాతరపై అటవీశాఖ నిఘాను కొనసాగిస్తున్నది. ఎక్కువగా వెదురు వనం విస్తరించి ఉన్న ప్రాంతంలో ఈ జాతర జరుగుతుండగా ముందు జాగ్రత్త చర్యగా అటవీ అధికారులు, సిబ్బంది జాతర ప్రాంగణంలో పర్యవేక్షిస్తున్నారు. జాతర జరిగే నాలుగు రోజుల పాటు ఎఫ్ఎస్ఓ, ఎఫ్బిఓ, బేస్‌క్యాంపు, ఎనిమల్‌ట్రాకర్స్, ఇడిసి వాచర్లతో కూడిన 12 మంది బృందం జాతరలో కలియతిరుగుతూ తమ నిఘా కొనసాగిస్తున్నారు. కుటుంబసమేతంగా జాతరకు తరలివస్తున్న భక్తులు అక్కడే వంటావార్పు చేసుకొని తిని వెళుతున్న క్రమంలో అడవిలో నిప్పు పడకుండా చూడాలని, వంట చేసుకున్న వెంటనే నిప్పు చల్లార్చాలని అటవీశాఖ బృందం వారికి సూచిస్తున్నది. అదేవిధంగా వెదురు బొంగులు, ఇతర చెట్లను నరకకుండా గమనించే దిశగా ఈ బృందం తమ పర్యవేక్షణను కొనసాగిస్తున్నది. అయితే జాతర సమయంలో ఎవరు కూడా జాతర ప్రాంగణం దాటి అడవిలోకి రాకుండా చుట్టూ ట్రెంచులు కొట్టినప్పటికీ తాత్కాలికంగా వాటిని పూడ్చి వేసారు. దీంతో జాతర ప్రాంగణం నుండి చాలా దూరం వరకు భక్తులు చెట్లను ఆశ్రయించి తమ అడ్డాలు ఏర్పాటు చేసుకుంటున్నారు.






## జాతరలో డోలు పట్టిన ఎస్ఐ

*గూడూరు, జనవరి 28, ప్రభాతవార్త*

మండలంలోని వట్టెవాగు సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొన్న ఎస్ఐ తాను కూడా భక్తులతో మమేకమైపోయారు. విధి నిర్వహణలో భాగంగా



చేతిలో లాఠీ, అవసరమైతే గన్ను పట్టాల్సిన ఎస్సై జాతరలో భక్తి పారవశ్యంతో ఏకంగా డోలు కళాకారులతో కలిసి డోలు వాయించిన సంఘటన బుధవారం జరిగింది. వట్టేవాగు జాతర బందోబస్తులో పాల్గొన్న గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి జగన్నాయకుల గూడెం నుండి పగిడిద్దరాజును గద్దెలకు తరలిస్తున్న క్రమంలో నిర్వహించిన ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపులో ముందు భాగంలో ఉన్న ఆయన ఈ సందర్భంగా కొద్దిసేపు డోలు కళాకారులతో కలిసి డోలు వాయించి సందడి చేశారు. ఈ దృశ్యం అక్కడున్న వారిని అందరిని ఆకట్టుకుంది.

## 987 మంది భక్తులతరలింపు

*కొత్తగూడ,జనవరి 28, ప్రభాత వార్త*

కొత్తగూడ లో ఏర్పాటు చేసిన ఆర్టీసీ పాయింట్ నుండి మేడారం జాతరకు 987 మంది భక్తులను బస్సులలో తరలించినట్లు క్యాంపు ఇన్చార్జిలు ఒరుగంటి కొమ్మాలు, రాజు!!!అన్నారు. బుధవారం సాయంత్రం వరకు మొత్తం17 బస్సులలో భక్తులను సురక్షి తంగా మేడారం మహా జాతరకు తరలించినట్లు వారు తెలిపారు.

## ప్రాణాపాయ స్థితిలో సోబుల సాయికుమార్

### దాతల సహాయం కోసం ఎదురుచూపులు

*దమ్మపేట రూరల్ జనవరి 28 ప్రభాతవార్త :*

ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న దమ్మపేటకు చెందిన సోబుల సాయి కుమార్ తలలో రక్తం గడ్డ కట్టి ప్రాణ పాయ స్థితిలో ఖమ్మం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఆటో నడుపుతూ దమ్మపేట అర్బన్ కాలనీలో ఇద్దరు చంటి పిల్లలతో జీవనం సాగిస్తున్న సోబుల సాయి కుమార్ ది నిరుపేద కుటుంబం. తలలో రక్తం గడ్డ కట్టడంతో ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్సకు రూ :3 లక్షల వరకు అవసరం అవడంతో నిస్సహాయ స్థితిలో ఆ కుటుంబం ఉంది. అందిన వరకు అప్పులు చేశామని తమ చేతులో చిల్లి గవ్వలేదని తండ్రి వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. చికిత్సకు రూ :3 లక్షల వరకు అవసరమని దాతలు అందించే ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నామని తండ్రి వెంకటేశ్వరావు విలపించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన కొడుకుని ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని తండ్రి వెంకటేశ్వరరావు కోరారు. దాతలు ఎవరైనా సహాయం చేయాలనుకొనే వారు 7396504903, నెంబర్ కు ఫోన్ పే ద్వారా గాని, నేరుగా గాని సహాయం చేయాలని కోరారు. చావు బ్రతుకుల్లో ఉన్న తన బిడ్డకు పునర్జన్మ ప్రసాదించాలని వేడుకున్నారు.

## బిఆరఎస్ పేట ఎన్నికల సమన్వయకర్తగా ఉప్పల వెంకటరమణ

*అశ్వారావుపేట రూరల్, జనవరి 28 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మున్సిపాలిటీగా ఎన్నికల బిఆరఎస్ పార్టీ కోఆర్డినేటర్‌గా ఉప్పల వెంకటరమణని పార్టీ అధిష్టానం నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఉప్పల వెంకటరమణ బుధవారం స్థానిక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి పట్టణంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ వార్డుల్లో పోటీ చేయబోయే అభ్యర్థులను ఆయన పరిచయం చేసుకుని, వారితో ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీపై బిఆరఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త**




నర్సంపేట మున్సిపల్ కార్యాయలంలో బుదవారం జిల్లా కలెక్టర్ సత్య శారదదేవి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ఏర్పాట్లు, భద్రత చర్యలు, సిబ్బంది విధులు తదితర అంశాలపై అదికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రక్రియలో మొదటి రోజైన ఈ రోజు మున్సిపాలిటీలో 30 వార్డులకు గాను 11 నామినేషన్లు దాఖలు అయ్యాయి. కలెక్టర్‌తో పాటు అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రవీంచందర్‌రెడ్డి, కమీషనర్ కాట భాస్కర్ తదితరులు ఉన్నారు.

## టీజీ ఎడ్‌సెట్ -2026 షెడ్యూల్ ప్రకటన

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 28 ప్రభాతవార్త :**



టీజి ఎడ్‌సెట్-2026 షెడ్యూల్‌ను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి, కేయూ వైస్ ఛాన్సర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, వైస్ చైర్మన్లు ఆచార్య పురుషోత్తం, ఆచార్య మహామూద్ అలీ, ఆచార్య శ్రీరామ్ వెంకటేష్, టీజీ ఎడ్‌సెట్ - 2026 కన్వీనర్ కేయూ ప్రొఫెసర్ ఆచార్య వెంకట్రాంరెడ్డి షెడ్యూల్‌ను బుధవారం విడుదల చేశామని తెలిపారు. నోటిఫికేషన్ ఫిబ్రవరి 20న విడుదల, ఫిబ్రవరి 23నుంచి ఏప్రిల్ 18వరకు ఆన్లైన్లో అప్లికేషన్లు స్వీకరించి, మే 12న కంప్యూటర్ బేస్డ్ ఆధారంగా ఎంట్రెన్స్ నిర్వహిస్తామని కన్వీనర్ ఆచార్య వెంకటరామిరెడ్డి తెలిపారు.

## మేడారం జాతరలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవాభావం

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 28 ప్రభాతవార్త :**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన వందమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరలో సేవలు అందించేందుకు బుధవారం మేడారం చేరుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, ఈనెల 31వ తేదీ వరకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతర ప్రాంగణంలో భక్తులకు అవసరమైన సేవలు అందించనున్నట్లు తెలిపారు. మేడారానికి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మార్గదర్శనం, శుభ్రత, భద్రతా చర్యలు, అవగాహన కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చురుగ్గా పాల్గొంటారని పేర్కొన్నారు.జాతరలో సేవలందిస్తున్న విద్యార్థులతో పాటు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందర్, డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీలత కూడా పర్యవేక్షణ చేస్తూ మార్గనిర్దేశం చేస్తున్నారని ఆమె తెలిపారు. సామాజిక సేవా దృక్పథంతో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మేడారం జాతర సేవల్లో పాల్గొనడం అభినందనీయమని ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రశంసించారు.




# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**వర్ధన్నపేట/వరంగల్ జనవరి 26 ప్రభాతవార్త**



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాల్ కార్యాలయాల్లో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ముందుగా ప్రీ స్క్రూటినీ, హెల్ప్ డెస్క్ ను సందర్శించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఏమైనా అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేయాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్డుల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో ఆర్ వో లతో మాట్లాడి నామినేషన్లు తీసుకునేందుకు ఏమేమి ఏర్పాట్లు చేశారని, అవసరమైన అన్ని పత్రాలు, వార్డు రిజిస్టర్ లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను సూచించారు. నామినేషన్ల స్క్రూటినీ సమయంలో ఎక్కువ మంది అభ్యర్థులు వస్తే ఎలా చేస్తారనీ ప్రశ్నించగా ఒక్కొక్కరిని పిలుస్తామని మిగతా వారు వేచి ఉండేందుకు బయట షామియానాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆయా మున్సిపాలిటీల్లో నేటి (బుధవారం) నుంచి నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని రకాల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని, నామినేషన్ల ఉప సంహరణ తర్వాత వచ్చే నెల 11న పోలింగ్ జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, ఆర్డీఓలు సుమా, ఉమారాణి, మునిసిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని తూ.చ.తప్పక పాటించాలి

### - రాజకీయ నాయకులు సహకరించాలి

### - అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



మున్సిపల్ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ కోరారు. ఎన్నికల నిర్వహణకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైనందున రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు సమర్పణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జతపర్చాల్సిన ధ్రువీకరణ పత్రాలపై పలు రాజకీయ ప్రతినిధులతో బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. నామినేషన్ దాఖలుచేసే అభ్యర్థులు ఖచ్చితమైన ధృవపత్రాలతో నామినేషన్ కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు ఏమైనా వివరాలు తెలుసుకోవాలనుకుంటే సంబంధిత రిటర్నింగ్ అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని రాజకీయ ప్రతినిధులకు తెలిపారు. అలాగే పోలింగ్ సందర్భంలో మహిళలకు, పురుషులకు వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసే అభ్యర్థులు ఓటరు జాబితాలో ముందస్తుగా తమ పేర్లను పరిశీలించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ పూర్తివివరాలు అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ ఈనెల 28తేది నుండి 30వతేది సాయంత్రం 5గంటల వరకు మున్సిపల్ నిబంధనల ప్రకారం ఆయా వార్డులలో ఓటర్ల జాబితాలను ప్రదర్శించుట, స్వీకరించిన నామినేషన్ల పరిశీలన ఈనెల 31న జరుగుతుంది. ఏమైనా నామినేషన్ల తిరస్కరణకు గురైతే అప్పీలు చేసుకొనేందుకు చివరి తేది ఫిబ్రవరి 01న సాయంత్రం 5గంటల లోపు ఉంటుందని, దాఖలై అప్పీళ్ళ పరిష్కరణకు ఫిబ్రవరి 2వ తేదీ సాయంత్రం 5గంటల లోపు, నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3న మధ్యాహ్నం 3గంటలలోపు ఉంటుందని, పోటీ చేసే అభ్యర్థుల జాబీతా ప్రచురణ ఫిబ్రవరి 3న మధ్యాహ్నం 3గంటల తరువాత ఉంటుందన్నారు. పోలింగ్ తేది ఫిబ్రవరి 11న ఉదయం7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరుగుతుందని, రీపోలింగ్ ఏమైనా ఉన్నట్లయితే ఫిబ్రవరి 12న నిర్వహించబడుతుందన్నారు. 13వ తేదీ ఉదయం 8గంటల నుండి ఓట్ల లెక్కింపు నిర్వహించబడునని అదనపు కలెక్టర్ రాజకీయ ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశంలో ఎన్నికల పర్యవేక్షకులు శ్రీధర్, వివిధ రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్‌కు ఎంపికైన అనూష

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 28 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ నుండి 10-1-26 నుండి 15 -1-26 భోపాల్ లోని సేజ్ యూనివర్సిటీలో జరిగిన సౌత్ వెస్ట్‌జోన్ వెయిట్ లిఫ్టింగ్ మహిళా విభాగంలో 77కేజీల కేటగిరీలో సెలెక్ట్ అయి అల్ ఇండియాకు అర్హత సాధించిందని స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. అనుష అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపిక కాగా, ఈనెల చండీగడ్‌లోని, పంజాబ్ యూనివర్సిటీ బుధవారం నుండి 31 వరకు జరిగె మహిళ వెయిట్లిఫ్టింగ్ 77కేజీ కేటగిరీలో పాల్గొన బోతున్నదని స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ఆచార్య వై వెంకయ్య ప్రకటనలో తెలిపారు. అనుష, ఖమ్మంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కాలేజీలో బి.ఎ. చదువుతున్నారు.

## చుంచుబందం తండలో గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి

### 200 లీటర్ల బెల్లంపానకం ధ్వసం

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 28**

బయ్యారం మండలం కోయగూడెం గ్రామపంచాయతీ చుంచుబందం తండలో గుడుంబా స్థావరంపై పోలీసులు బుధవారం దాడి చేశారు.గార్ల బయ్యారం సీఐ ఎల్.రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడిలో పది లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడంతో పాటు 200 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేశారు.గుడుంబా నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సొంత గూటికి చేరిన నాయకులు

**పరకాల జనవరి 28 (ప్రభాత వార్త)**

పరకాల పట్టణం 1వ వార్డుకు చెందిన సీనియర్ నాయకులు బండారి సుగుణాకర్, 5వ వార్డుకు చెందిన యాట ప్రశాంత్ లు బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలపై నమ్మకంతోనే తాము తిరిగి సొంత గూటికి చేరుతున్నామని చేరిన నాయకులు తెలిపారు. అనంతరం ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. అభివృద్ధి పనులు చేయడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. పట్టణంలో సమస్యలు పేరుకుపోతున్నా వాటి పరిష్కారానికి సరైన చర్యలు లేకపోవడం ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. ఎన్నికల



సమయంలో మహిళలకు రూ.2500, పెన్షన్లు, తులం బంగారం, పంట బోనస్ వంటి హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలిచి భారీ మెజారిటీతో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులోనూ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడారం జాతర సందర్భంగా రద్దు చేయబడిన బస్సులుపటీఎం హనుమకొండ బస్టాండ్ మల్లేశం

జనవరి 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:మేడారం జాతర సందర్భంగా ది. 28 01 2026 నుండి 01 02 2026 వరకు ఈ క్రింది బస్సులు రద్దు రద్దు చేయబడ్డాయని మేడారం జాతర స్పెషల్ ఇంచార్జ్ హన్మకొండ బస్టాండ్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ మల్లేశం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రధానంగా సిద్దిపేట ఎక్స్ప్రెస్, దేవరుప్పుల, తమ్మడపల్లి ( జి), పిసర, వేలేరు, ఫతేపూర్, ఎర్రబెల్లి, రాయగూడెం, దండేపల్లి, తాటికొండ తదితర బస్సులు రద్దు చేయబడ్డావని హనుమకొండ బస్టాండ్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ మల్లేశం ప్రకటనలో తెలియజేశారు. కావున ఆ రూట్ లో వెళ్లే ప్రయాణికులు గమనించవలసిందిగా కోరారు.

# ఖేలో ఇండియాలో తెలంగాణ ముందంజలో నిలవాలి

**ప్రభాతవార్త సుబేదారి**

:కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న ప్రథమ ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్ లో తెలంగాణ క్రీడాకారులు ముందంజలో నిలవాలని హనుమకొండ జిల్లా క్రీడలు యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం హనుమకొండ జవహర్లాల్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్ ఎంపిక పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైబల్స్ లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి అంతర్జాతీయ ప్రమాణాలతో శాస్త్రీయ శిక్షణ అందించాలనే ఉద్దేశంతో స్పోర్ట్స్ అథారిటీ ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని తొలిసారిగా గిరిజనులకు ప్రత్యేకంగా క్రీడలు నిర్వహించడంతో భవిష్యత్తులో ఎక్కువ సంఖ్యలో యువత క్రీడల పట్ల ఆకర్షితులవుతారన్నారు. అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాంశంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయస్థాయిలో జరిగే ఎంపిక పోటీలకు ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 300 మంది క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. 33 సంవత్సరాల పాటు రెజ్లింగ్ కోచ్ గా పనిచేసి



ఇటీవల పదవి విరమణ పొందిన కొండ నరసింగరావును జిల్లా క్రీడల అధికారి అశోక్ కుమార్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి, తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు అహ్మద్ జాబ్రీ, అస్లాం, స్విమ్మింగ్, రెజ్లింగ్ కార్యదర్శులు స్వామి చరణ్,మహ్మద్ కరీం, సీనియర్ రెజ్లింగ్ కోచ్ నరసింగరావు, ఆయా క్రీడల ఎంపికల కమిటీ బాధ్యులు శ్రీమన్నారాయణ, మూడ్ జైపాల్, నవీన్, సంపత్ సహా డిఎస్ఏ కోచ్ లు , వ్యాయామ విద్య ఉపాధ్యాయులు , క్రీడాకారులు పాల్గొన్నారు.

## మూడు రోజులపాటు కొనసాగనున్న మహా అన్నదాన సేవా కార్యక్రమం

**ఆత్మకూరు, ప్రభాతవార్త జనవరి 28**



:మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు వెళ్లే భక్తుల ఆకలి తీర్చేందుకు ఆత్మకూరు మండల కేంద్రంలో ఉచిత అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. ప్రముఖ దాత వెనిశెట్టి శశిధర్ ఆధ్వర్యంలో, సూర్య మెస్ సౌజన్యంతో కెనరా బ్యాంక్ పక్కన ఈ నెల 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు భోజనం అందిస్తున్నారు.మేడారం వెళ్లే, తిరిగి వచ్చే భక్తులు ఈ అన్నదాన సేవను సద్వినియోగం చేసుకుంటూ నిర్వాహకులను అభినందిస్తున్నారు. ప్రయాణ అలసట, రద్దీ, ఖర్చుల భారం మధ్య ఈ ఉచిత భోజనం భక్తులకు ఎంతో ఊరటనిస్తోంది. వరుసగా మూడో ఏడాది కూడా అన్నదానాన్ని నిరంతరాయంగా నిర్వహించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలుస్తోంది. సేవయే పరమార్థమనే భావనతో వెనిశెట్టి శశిధర్ స్వయంగా కార్యక్రమాన్ని పర్యవేక్షి స్తున్నారు.

## భక్తి పరవశం లో మునిగిన అగ్రంపాడు

**ఆత్మకూర్ ప్రభాతవార్త జనవరి 28**

మినీ మేడారం గా ప్రసిద్ధిగాంచిన అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతర మహా ఘట్టం బుధవారం మొదలైంది. భక్తజన సందోహం మధ్యన ముందుగా పూజారులు సాంప్రదాయ బద్ధకంగా పసుపు కుంకుమలను, ఘటం వరాల కుండలని, వనాన్ని గద్దెలకు తీసుకొచ్చారు. సారలమ్మ పూజారి గుల్లపెల్లి సాంబశివరావు ఇంటి నుండి సారలమ్మను భాజా భజంత్రీలు డప్పు చప్పులు శివసత్తుల పూనకాలు భక్తజన సందోహం మధ్యన గద్దెకు తీసుకొచ్చారు. ఎదురుకోళ్లు ఎగురవేసి సా రలమ్మను భక్తులు పొర్లుదండాలు పెట్టి అమ్మవారిని దర్శించుకున్నారు. దీంతో భక్తి పరవశ్య లో భక్తులు మునిగితేలారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కొబ్బరికాయలు పసుపు కుంకుమలు నిలువెత్తు బంగారంతో వనదేవతలను దర్శించుకున్నారు.జాతరలో విస్తృతంగా వైద్య సేవలు: ఈసారి జాతరలో ఆత్మకూర్ మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన నేతృత్వంలో సుమారు 50 మంది వైద్య బృందం సేవలందిస్తున్నారు. జాతరలో సంరక్ష ఆసుపత్రి వారు



భక్తుల కోసం ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. పోలీస్ శాఖ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి విస్తృతంగా సేవలందిస్తున్నారు. జాతర ప్రత్యేక అధికారి ఆర్డీవో నారాయణ తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు భక్తులకు సేవలు అందిస్తున్నారు. జాతరలో మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి మాజీ చైర్మన్ బోరిగం స్వామి చైర్మన్ వంచ రంగారెడ్డి, అగ్రంపాడు సర్పంచ్ గంగుల మహేందర్ ఈవో నాగేశ్వరరావు పూజారులు జాతరలో విస్తృతంగా పర్యవేక్షి స్తున్నారు.

## తోలి రోజు 5 నామినేషన్లు

**పరకాల జనవరి 28 (ప్రభాత వార్త )**



పరకాల పురపాలక సంఘం ఎన్నికల్లో భాగంగా అధికారులు నామినేషన్లు స్వీకరించారు. తొలి రోజైనా బుధవారం ఐదు నామినేషన్లు దాఖలు చేశారు. మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ అవార్డు నుండి నల్లెల్ల అనిల్ కుమార్ (కాంగ్రెస్ ), 20వార్డు నుంచి పాలకుర్తి తిరుపతి (బీజేపీ ), 11వ వార్డు నుంచి మార్త రాజభద్రయ్య (బీజేపీ ), 16 వ వార్డు నుంచి వీర్ల శంకర్ ( కాంగ్రెస్), 18వ వార్డు నుంచి ఒంటేరు కోమల (స్వతంత్ర) లు నామినేషన్ వేశారు. మొత్తం 22 వార్డులకు గాను కేంద్రాల్లో నామినేషన్లను బ్రతికేయ పార్టీలు చూసుకోవడంతో ఇంకా నామినేషన్ల ప్రక్రియ వేగవంతం కాలేదు.అలాగే అభ్యర్థులకు కావాల్సిన నో డ్యూ సర్టిఫికెట్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులకు కావాల్సిన నో డ్యూ సర్టిఫికెట్లు ఇవ్వడానికి సమయం పడుతుండటంతో అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా నో డ్యూ సర్టిఫికెట్ల జారీ చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు. నామినేషన్ స్వీకరణ సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల సెంటర్ల వద్ద నిషేధాజ్ఞలు ఉన్నందున ఎక్కువమంది గుమిగూడకుండా ఉండే విధంగా పోలీసులు పర్యవేక్షణ చేస్తున్నారు.

# అమ్మవారిపేటలో ప్రారంభమైన చిన్న మేడారం జాతర

**కాజిపేట్ జనవరి28(ప్రభాతవార్త)**

కాజీపేట మండలం అమ్మవారి పేటలో చిన్న మేడారం జాతర భక్తులు జయ జయధ్వానాల మధ్య బుధవారం సాయంత్రం ప్రారంభమైంది. మొదటి రోజు కీలక ఘట్టమైన సారలమ్మ ఆగమనం నేపథ్యంలో అమ్మవారిపేట చిన్న మేడారం మొత్తం భారీ జనంతో నిండిపోయింది. సారలమ్మ అమ్మవారిని పూజారులు డోలు, వాయిద్యాలతో తోడ్కొని వచ్చి గద్దెలపై ప్రతిష్ఠించారు. పగిడిద్దరాజు, గోవిందరాజులనూ గద్దెలపై కొలువు దీర్చారు. ఈ కార్యక్రమంలో మడికొండ ఇన్స్పెక్టర్,





పుల్యాల.కిషన్, ఎస్సై,పి.రాజకుమార్, ఎస్సై, జె.రాజబాబు, తోటి, సిబ్బంది,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీఎస్ భీమారం స్కూల్ కంప్లెక్స్ సమావేశంలో విద్యా పురోగతిపై సమీక్ష

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్‌లో బుధవారం నిర్వహించిన స్కూల్ కంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాధికారి (ఎం.ఈ.ఓ) శ్రీ యల్లా మధుసూదన్ రెడ్డి గారు విద్యా బోధనలో జరుగుతున్న పురోగతిని సమగ్రంగా సమీక్షి ంచారు. ఈ సమావేశంలో బేస్‌లైన్, మిడ్‌లైన్ పరీక్షల ఫలితాలు, విద్యార్థుల అభ్యాస స్థాయిలు, ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధనా వ్యూహాలు, తరగతుల్లో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగంపై ఎం.ఈ.ఓ గారు చర్చించారు. ప్రతి పిల్లవాడికి పాఠ్యాంశాలు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు కొత్త పద్ధతులు అవలంబించాలని సూచించారు. అలాగే రాబోయే 3వ తరగతి నీలిళీ మాక్ టెస్ట్ నిర్వహణకు సంబంధించిన సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష ఫిబ్రవరి 26, 2026న జరగనున్న నేపథ్యంలో, ఉపాధ్యాయుల మధ్య ఆలోచనల మార్పిడి, ఉత్తమ బోధనా పద్ధతులపై చర్చ జరిగింది. స్కూల్ కంప్లెక్స్ హెచ్ఎం శ్రీ జి. వెంకట రమణ గారు, కంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలు మరియు ఉపాధ్యాయులు ఈ సమావేశంలో పాల్గొని విద్యార్థుల అభ్యాసాభివృద్ధిపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## మొదటి రోజు ఏడు నామినేషన్లు దాఖలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొదటి రోజున మొత్తం ఏడు నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. 33 వార్డులకు గానూ 7 నియమినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ సెంటర్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవిల ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగింది. మొదటి రోజు 29వ వార్డు నుండి యాటం పద్మ, 10వ వార్డు నుండి దాసరి సునీత, 11వ వార్డు నుండి దాసరి రాజశేఖర్, 19వ వార్డు నుండి ఏ.ఏ. నయీం, 31వ వార్డు నుండి పెండం గణేష్, 24వ వార్డు నుండి శీలం జయలక్ష్మి ్మ, 16వ వార్డు నుండి బలిజ రాజిరెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు.

## ఎన్నికల నియమవళి పక్కాగా అమలు చేయాలి

**నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

కోరుట్ల, ప్రభాతవార్త :



ఎన్నికల నియమవళి పక్కాగా అమలు చేయాలనీ, నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. కోరుట్ల మున్సిపాలిటీల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరుగుతోందా లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, శాంతియుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓలు జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వనం నుండి జనంలోకి వచ్చిన సారలమ్మ

**భక్తులకు కొంగుబంగారమై దర్శనం**

చిట్యాల, జనవరి 28 ప్రభాతవార్త:

మండలంలోని వెంచరామి, కాల్వపల్లి మానేరు వాగు ఒడ్డున వెలసిన పూరేడు గుట్ట జాతర కు జనం వేలాదిగా తరలివస్తున్నారు. భక్తులకు కొంగుబంగారమై వరాలిచ్చే హల్లుల కోసం భక్తులు వేలాదిగా తరలివచ్చి వేంచేసి ఉన్నారు. వనం నుండి జనంలోకి సారలమ్మ ప్రత్యేక పూజలు అందుకొని 6:30 గంటలకు పూరేడు గుట్ట జాతరకు డప్పు చప్పుల మధ్య గద్దెలకు చేరారు. ఇప్పటికే జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జాతర కమిటీ ఆధ్వర్యంలో సౌకర్యాలను మెరుగుపరిచారు. సుమారు లక్ష మంది వరకు జాతరకు వచ్చి అమ్మవార్లకు తమ మొక్కులు ప్రతి ఏటా సమర్పించుకుంటారు. సారలమ్మ రాకతో భక్తులు పులకరించి పోయారు. పూరేడు గుట్ట జాతరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల నుండి ప్రతి ఏటా వేలాదిగా భక్తులు వచ్చి అమ్మవార్లకు ముక్కులను సమర్పించుకుంటారు. భక్తుల సంఖ్య ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం ఉందని కమిటీ చైర్మన్ నాయని స్వామి తెలిపారు.

## మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు తరుగుతున్న ఆర్టీసీ బస్సు సర్వీసులు

. చిట్యాల, జనవరి 28 ప్రభాతవార్త:



మండల కేంద్రం నుండి మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ఆర్టీసీ బస్సు సర్వీసులు తరలిపోతున్నాయి. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్ కౌంటర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం ప్రారంభించిన విషయం తెలిసిందే, ఇప్పటికే ఆర్టీసీ కౌంటర్ నుండి 17 బస్ సర్వీసులలో భక్తులు మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లాయి. ఇంకా ఏడు బస్సులు కౌంటర్ వద్ద అందుబాటులో ఉన్నట్లు కౌంటర్ ఇన్చార్జీలు సాధానంద కుమార్, కేకే స్వామిలు తెలిపారు. ఆర్టీసీ బస్సు సర్వీసులోనే సురక్షి త ప్రయాణం అని, భక్తులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా, ఆర్టీసీ బస్సు సర్వీసులలో ప్రయాణించాలని వారు కోరారు. కార్యక్రమంలో కే శ్రీనివాస్, వి లక్ష్మీ ్మనారాయణ, బి రవీందర్, ఏం సారయ్య, పి సతీష్, నరసింహ రాములు, యాదగిరి తదితరులు ఉన్నారు.

## ఎం జె ఎస్ మండల అధ్యక్షుడిగా నదునూరి రాజకుమార్

చిట్యాల, జనవరి 28 ప్రభాతవార్త :



మండల మాదిగ జాగృతి సంఘం మండల అధ్యక్షుడిగా నద్దునూరి రాజ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాదిగ జాగృతి సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మాదిగ జాగృతి సంఘం జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మాదిగ జాగృతి సంఘం చిట్యాల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా దాసారపు సృజన్ కుమార్, ప్రధాన కార్యదర్శులుగా నేరెళ్ల రమేష్, కండె రమేష్ , కార్యదర్శి గా మట్టేవాడ కుమార్, కోశాధికారిగా రత్న రమేష్, కార్యవర్గ సభ్యుడుగా పర్లపల్లి కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మాదిగ జాగృతి సంఘం మాదిగల సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో మాదిగ సమాజాన్ని ఉన్నతీకరించుకోవడం కోసం నిర్మాణం చేయడం జరుగుతుందని జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిటీ అధ్యక్షులు కమిటీ నాయకులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు బాధ్యత ఇచ్చి మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు, మాదిగ జాగృతి సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్ల అశోక్ ఎం జె ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**జిల్లా ఉపాధ్యక్షురాలు**

**నీలిమారెడ్డి.**

**రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం**

**క్యాలెండర్ ఆవిష్కరణ.**

చిట్యాల, జనవరి 28 ప్రభాతవార్త:



ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు నీలిమారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ రూపొందించిన క్యాలెండర్, మండల శాఖ స్టిక్కర్ క్యాలెండర్లను ఎంఈఓ కోడెపాక రఘుపతి ఆవిష్కరించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొమ్మ రాజమౌళి, దాసరపు రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షురాలు నీలిమారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం సిపిఎస్ ను రద్దుచేసి, ఓపిఎస్ ను పునరుద్ధరించాలని కోరారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 5న పార్లమెంటు ముందు నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం జయశంకర్ జిల్లా జిల్లా శాఖ రూపొందించినటువంటి జిల్లా క్యాలెండర్ను మరియు చిట్యాల మండల శాఖ స్టిక్కర్ క్యాలెండర్ ను చిట్యాల మండల విద్యాశాఖ అధికారి శ్రీ కోడేపాక రఘుపతి గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ బొమ్మ రాజమౌళి మరియు దాసారపు రాజయ్య గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి నీలిమా రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు నివ్వాలని, సి పి ఎస్ ను రద్దు చేసి, ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 5వ తేదీన పార్లమెంట్ ముందు నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## మారాథోన్ రన్నర్ పిల్లి రాజు ను అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాత వార్త.

ఇటీవల ముంబై, కోల్‌కతా, ఢిల్లీ నగరాలలో జరిగిన అంతర్జాతీయ స్థాయి మారాథోన్‌లలో పాల్గొనితన ప్రతిభతో మెడల్స్ సాధించిన ఏఆర్ కానిస్టేబుల్ పిల్లి రాజు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఇటీవల నిర్వహించిన ముంబై మారాథోన్‌లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 70 వేల మంది పాల్గొన్నారని, ఇది ఆసియాలోనే అతిపెద్ద మారాథోన్‌గా గుర్తింపు పొందిందని పిల్లి రాజు తెలిపారు. పోలీస్ అధికారుల ప్రోత్సాహంతో దేశవ్యాప్తంగా అనేక ప్రతిష్ఠాత్మక మారాథోన్‌లలో పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నట్లు తెలిపారు.